ప్రజాశక్తి

Vol. 2, no. 13

(Apr. 7, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 13

(Apr. 7, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

వెల : 0-2-0 PRAJASAKTI Regd. No. M. 4486.

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీశాఖ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 7-4-43 బెజవాడ | సంచిక 13

★ భూమినిబట్టి విత్తనం వేయాలి

అధికాహారోత్పత్తికి మరికొన్ని సలహాలు

ఎక్కువ పంటలు పండించడానికి ఎరువులు ఎలా వుపయోగపడతాయో, గతవారపు పత్రికలో ప్రకటింపబడింది. అధికపంటలు పండించుటకు ఎరువులు వుపయోగించుటతో బాటు, మంచి విత్తనాలు కూడా వేయాలి. రెండువంటలు పండేచోట్ల ఏ విత్తనాలు వేయాలో: తక్కువకాలం నీరువచ్చే భూములకూ, ఎక్కువ కాలం నీరువచ్చే భూములకూ, ఎలాంటి విత్తనాలు వేయాలో: నీరుచాలని చెరువుల క్రింది పల్లాలలోనూ, చవిటి భూములలోనూ, ముంపు ప్రదేశాలలోనూ, ఎలాంటి విత్తనాలు వుపయోగించాలో, తెలుసుకొని వాటిని వుపయోగించితే పంటల్ని చాలా ఎక్కువగా పండించవచ్చు. అలాగే, బావులక్రింద పండే తమిదపంటలకు, మెరకభూములలో పండే జొన్న, సజ్జ, వగైరా మెరకపంటలకు, కూడా మంచి విత్తనాలు ఏవో తెలుసుకోవాలి. ఈ విధంగా మంచి విత్తనాలు వేయడం, సాధ్యమైన అన్నిచోట్ల రెండో పంటలు పండించడం, మాగాని గట్లమీదకూడ అపరధాన్యాదులు పండించడం, ప్రారంభిస్తే ఎక్కువ పంటలు పండించి, అహారవస్తువులకొరతను తీర్చనూ వచ్చు: రైతులు తగినంత లాభం పొందావచ్చు.

వరివిత్తనాలు

డెల్టాభూములలో సారవ, దాళవ, రెండుపంటలు పండించే చోట్ల మార్టేరు నెం 9 రు (గరికసన్నం) బాగా పండుతుంది. ఇది 8 నెలల పంట. రెండు పంటలకూ వేయవచ్చు. [illegible] కూడా రెండు పంటలకూ వేయవచ్చు. కాని, పంట నిలకడగా వుండదు. సారవపంటకు మార్టేరు నెం 3 రు (పొట్టిబసంగి) చాలమంచిది. ఇది దీపావళికే కోతకు వస్తుంది. ఎంతముందు వూడిస్తే అంతమంచిది. యకరంకి 30బస్తాలు వరకూ పండుతుంది. దీని తరువాత పెద్దబసంగి కూడా బాగానే పండుతుంది. కాని పొట్టిబసంగికంటె 15 రోజులు ఆలస్యంగా వస్తుంది. పైనచెప్పిన విత్తనాలు వేస్తే మొదటిపంటలు 8 మాసముల కాలంలోనే కోతకువస్తాయి. అందువల్ల భూమి బాగా అరి, రెండవపంట కూడా బాగాపండుతుంది. భూమి ఎంతబాగా అరితే పంటకు అంతమంచిది. తరువాత మార్టేరు నెం 15 రు (దాళవసన్నం). ఇది కూడా 8 నెలల పంట. దాళవపంటకు బాగా వుపయోగపడుతుంది. షార్టుక్రాప్ (నవంబరు 10 వరకు నీళ్ళువచ్చే) నేటియాకు మార్టేరు నెం 1 రు (నెంబరు అక్కుళ్ళు) వేయడం చాలమంచిది. ఈ పైరు పకేరోజున ఈనుతుంది అంతేగాక, మామూలు అక్కుళ్లకంటె యకరంకి 2 బస్తాలు ధాన్యం ఎక్కువగా పండుతుంది. దీని తరువాత మార్టేరు నెం 11 రు (నెంబరు కొణామణి) మంచిది. పై రెండు విత్తనాలూ కృష్ణా గోదావరి జిల్లాలలో మాత్రం బాగా పండుతున్నాయి. రాష్ట్రమంతటా, ప్రతి ప్రాంతంలోనూ బాగా పండేది జి. యి. బి నెం 24 రు (కిచ్చిడిసాంబారు). సగటున యకరంకి 20బస్తాలు పండుతుంది. కాని, వరిగడ్డి బాగా కాదు. అందుచేత గడ్డికూడా ఎక్కువగా కావాలంటే జి. యి. బి నెం 62 రు వేయాలి.

కామ్రేడ్ ముక్కామల నాగభూషణం

చవిటి, ముంపుభూముల్లో

చవిటి భూములలోనూ, బలం తక్కువగా వున్న భూములలోనూ, నెంబరు సన్నం బాగా పండుతుంది. దీనిని కృష్ణాజిల్లాలో ఎక్కువగా వుపయోగిస్తున్నారు.

అసలు ఏ పైరూ పండని చవిటి భూములను, జీలుగ వగైరా వచ్చి ఆకు ఎరువులతో బలపర్చి, బాగా దమ్ము జేసి, యస్. అర్. నెం 26 రు "బి" విత్తనాలు వేస్తే తప్పకుండా పైరు నిలచి పంట పండుతుంది. యకరంకి 15 బస్తాల వరకూ పండవచ్చు.

ముంపు భూములలోనూ, ఎదిగి పడిపోయి గవుసు వేసే భూములలోనూ, మార్టేరు నెం 16 రు (బాడవ కుసుమ) వేయడం చాల మంచిది. ఇది డిశంబరు నెల 10వ తేదీకి కోతకు వస్తుంది. యకరంకి 20 బస్తాలు పండుతుంది. దీనిని పశ్చిమగోదావరిజిల్లాలో వుపయోగిస్తున్నారు. ఇంకా ఎక్కువ నీరుండి, జనవరివరకూ నీళ్ళు తగ్గనిచోట్ల "కలింగపూతల" వేయాలి. ఇది కొల్లేటి ముంపులకు బాగా వుపయోగపడుతోంది. అంతకంటె నీరు ఎక్కువై, నిలువెత్తు నీరు వచ్చేచోట్ల, బెంగాల్ విత్తనములు తెప్పించి వేయాలి. ఆ పైరు తామర ఆకులవలె ఎప్పటికప్పుడు నీటిపైకి పెరుగుతుంది. కోతలు దోనెలమీదగాని, పడవలమీదగాని కోసుకోవాలి.

చెరువులక్రింద పల్లాలలో, నీరు 6 మాసాల కాలానికి పుష్కలంగా సప్లయి అయేచోట్ల, అట్రగడ మున్నూ; అఖరువరకూ నీరుండక ఒకటి లేక రెండో తడుల నీళ్లు తక్కువయ్యేచోట్ల నెంబరు అక్కుళ్లున్నూ వేసుకోవాలి. చాల చెరువులక్రింద ఒకటి లేక రెండు తడుల నీళ్ళు తక్కువై, పంటలు పోతున్నయి కాబట్టి, ఆచెరువులక్రింద అక్కుళ్ళువేయడం చాల అవసరం. వర్షాలు లేక, ప్రారంభంలో నీళ్ళురాని చెరువులక్రింద భూములను బాగా దున్ని, మార్టేరు నెం 4 రు (పెద్ద బసంగి) ను, గొర్రుతో వేయాలి. అది నల్లవరి మోస్తరుగా, మెరకపైరుగా పెరుగుతుంది. బాగా పండుతుంది. ఈ పద్ధతి కృష్ణాజిల్లాలో కొన్నిచోట్ల వాడుకలోకి తేబడి, బాగా ఫలించింది. ఈ పైరునుపట్టి మెరక భూములలో కూడా బిలువరి మోస్తరుగా గొర్రును ఎడబెట్టి పండించవచ్చును.

ఇవి సాధారణంగా ముంపు ప్రదేశాలకూ, రెండు పంటలుపండే భూములకూ, నీటి ఎద్దడి కలిగే భూములకూ, వుపయోగించవలసినవిత్తనాలు. భూముల సారాన్నిబట్టికూడా ఒక్కొక్క విత్తనం చాల పండుతుంది. ఉత్తర కృష్ణాజిల్లాలో ని కుసుమ, నెంబరు సన్నాలు, బాగాపండుతున్నాయి. పశ్చిమగోదావరిజిల్లాలో పొట్టి అట్రగడ, పునాస అక్కుళ్లు, పునాస కొణామణి, కృష్ణకాటుకలూ, ఎక్కువగా పండుతున్నాయి. అందుచేత, ఆయాజిల్లాలలో భూముల సారాన్నిబట్టి, వ్యవసాయ శాఖవారి సలహాలతో విత్తనాలు మార్చుకోవాలి.

ఇతర విత్తనాలు

జొన్నలలో గుంటూరు నెం 103 రు. విత్తనం బాగా పండుతుంది. ఇది కృష్ణా గుంటూరు జిల్లాలకు బాగా పనికివస్తుంది. రాయలసీమ లాంటి, వర్షాలు తక్కువగా వుండే ప్రదేశాలలో షోలాపూర్ విత్తనాలు వేయాలి. వర్షం తక్కువయినా పంట పండుతుంది. తమిద (రాగి లేక చోడి) విత్తనాలలో ఇ. సి నెం 593 రు. చాల మంచిది. ఇది పునాస, పంట, పైరు, అనే మూడు పంటలకూ పనికివస్తుంది. దీని తరువాత విజయనగరం నెం 33 రు కూడా చాల మంచిది. ఈ విత్తనం విశాఖపట్నం జిల్లాలో, బావుల క్రింది పంటలకు బాగా వుపయోగపడుతుంది. సజ్జ (గంటి) విత్తనాలలో పి. టి. నెం 700 రు మామూలు విత్తనంకంటె రెట్టింపు పంటనిస్తుంది. సజ్జ వేసేవారంతా యీ విత్తనం తప్పకుండా వేయాలి. కొర్రపంటకు నెం 6 రు విత్తనాలు మంచివి.

జాగ్రత్తలు

పైన జెప్పిన విధంగా విత్తనాలను వేయడమే గాకుండా, విత్తనాలను భద్రపరుచుటలో కొన్ని జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి. (1) విత్తనాలను 3 లేక 4 పర్యాయములు ఎండలో ఆరపోయాలి. (2) గాలి తగిలేచోటనే విత్తనములు వుంచాలి. (3) కొట్లలోనూ, గాదెలలోనూ నిలవబెట్టకుండా సంచులలో పోసివుంచాలి. (4) విత్తనముల బస్తాలకు మిరపకాయల కోరు తగులకూడదు. కోరు తగిలితే విత్తనము అసలు మొలవనే మొలవదు.

విత్తనాలు, ఎరువులూ, కూడా వెంటనే వ్యవసాయ శాఖవారి సలహాలు తీసుకొని, కావలసినవాటిని వారి ద్వారాగాని, సహకార పరపతి సంఘాలద్వారాగాని తెప్పించి వుంచుకోవాలి.

రెండు పంటలు

మాగాణి భూములలో సాధ్యమైన అన్నిచోట్ల రెండుపంటలు పండించాలి. సన్నధాన్యపు విత్తనాలు రెండు పంటలు పండించుటకు తప్ప, ఒకేపంట పండే చోట్ల వేయకూడదు. ఒకేపంట పండేచోట్ల, ముతక ధాన్యాలనే వేయాలి. సన్నధాన్యాలకంటె ముతకలు ఎక్కువ పంట పండుతయి. రెండవ పంటకు నీరు చాలనిచోట్లా, జనుము, పెసర వగైరా అవరధాన్యాలు పండనిచోట్లా, పదును వుండగానే బురదమీద వేయాలి. ఒకటి రెండుసార్లు నీరు పెడితేగాని, లేక వాన కురిస్తేగాని, మంచి పంట పండుతుంది. ఈ పద్ధతి కృష్ణా, గోదావరిడెల్టాలలో బాగా ఉపయోగపడుతుంది.

తరువాత మాగాణిగట్లమీద షోలాపూర్ కందివిత్తనాలు వేస్తే, పశువుల మేతకు అడ్డం లేకుండానే పెరిగి, పంట పండుతుంది. ఈ పద్ధతిని పశ్చిమగోదావరిజిల్లాలో కొన్నిచోట్ల పండిస్తున్నారు. మెరకభూములలోకూడా సాధ్యమైనంతవరకూ పునాసపైర్లూ, పైరు పైర్లూ, వేసి రెండు పంటలు పండించాలి. నల్లపరి, వేరుశనగ వగైరా పంటలలో కంది, ఆముదాలు, మొదలగు విత్తనాలు కలిపితే రెండుపంటలూ పండుతయి. అయితే రెండుపంటలూ ఒకేసారి పండేవి మాత్రం కలిపి వేయకూడదు. ఉదాహరణ: నల్లపరిలో, మొక్కజొన్న కలిపివేయకూడదు. అలా రెండుపంటలూ ఒకేసారి పండేవి వేస్తే, ఒక పైరు రెండవపైరును నాశనం చేస్తుంది. అందుచేత రెండూ రెండుసార్లు, ముందువెనకలుగా పండే పైర్లు వేయాలి. బావులక్రింద వరి పండించుటలో సారవ, దాళవ, రెండు పంటలూ పండించాలి. తమిద (రాగి లేక చోడి) అయితే మూడు పంటలుకూడా పండించవచ్చు. 1. పునాస, 2. పంట, 3. పైరు అనే పంటలు. ఈ పద్ధతిని విశాఖపట్నం జిల్లాలో పండిస్తున్నారు.

డొక్కనిండా మెక్కడమా? లేక బక్కచిక్కిన ప్రజలకు తోడ్పడమా?

వివాహాది శుభసమయాలలో ఏది కర్తవ్యం

వేలకొలది సంవత్సరాలనుండీ వివాహాది శుభకార్యాలలో అనేక తంతులూ, తతంగాలూ, కట్నాలు సమర్పించడం, అచారంగా వస్తున్నయి. ఇవి అనాటి కానాడు ఎక్కువై, సామాన్య మానవుని ఆర్థిక ప్రతిపత్తికి అందరాని బరువై అనేక సంసారాలను గుల్ల చేస్తున్నయి. అందువల్ల, యీ తంతులు, తతంగాలూ, ఖర్చులూ, కట్నాలూ, పోగొట్టడం ద్వారా, ప్రజల ఆర్థిక, సాంఘికాభివృద్ధులకొరకు పాటుబడడంకోసం, అనేకమంది చైతన్యవంతులూ, యువకులూ ముందుకు వస్తున్నారు.

ఈసందర్భంలో కామ్రేడ్స్ బడి వెంకటకృష్ణయ్య, భారతిగార్ల వివాహాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. కామ్రేడ్ వెంకటకృష్ణయ్య కట్నాలతోనూ, మంత్రాలతోనూ నిమిత్తం లేకుండా అంర్శ ప్రాయంగా ముందడుగు వేశాడు.

వధూవరులు పూలదండలు వేసుకున్న తరువాత కామ్రేడ్ ముక్కామల నాగభూషణం, రాయలసీమ కరువు నివారణ నిధికై అంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు కామ్రేడ్ కడియాల గోపాలరావుగారిచ్చిన పిలుపు వధూవరులకు, పెండ్లికివచ్చిన పెద్దలకు అందజేశాడు. రాయలసీమ ప్రజలు ఏవిధంగా బాధపడుతున్నదీ తిన తిండీ, కట్టగ నీళ్లు లేక ఎంతమంది ప్రజలూ, వారి పశువులూ ప్రాణాలు విడువవలసివస్తున్నదీ, వివరించి చెప్పి, కరువు నివారణకై ధన ధాన్య వస్తురూపేణా సహాయపడవలసిన అవసరాన్నీ, దాని రాజకీయ ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు.

వెంటనే కామ్రేడ్ కృష్ణయ్య రు 50 లు, కామ్రేడ్ భారతి రు 10 లు, పెండ్లికి వచ్చిన పెద్దలంతా రు 31-0-0లు, యువజన సంఘం రు 5 లు, మహిళా సంఘం రు 5 లు, బాలసంఘం రు 0-2-0లు-మొత్తం రు 101-11-0 లు యిచ్చి తమ త్యాగాన్నీ, సోదర మానవ ప్రేమనూ ప్రదర్శించారు. ఇంకా కొంతమంది తమ గ్రామాలలో బట్టలూ, ధాన్యం, డబ్బు చందాలు వేసి పంపిస్తామని వాగ్దానాలు చేశారు.

ఈవిధంగా పెండ్లికి వచ్చినవారూ, దంపతులూ కూడా ఏది కర్తవ్యమో ఋజువు చేశారు.

ప్రజాశక్తి

బుధవారం 7-4-1943

కరువు - దోపిడీలు

దేశాన్ని, ప్రజలను ఆలముకొంటున్న దుర్భరమైన క్షామాన్ని [illegible] పరిణామంగా రానున్న విషమ పరిస్థితులను [illegible] ప్రజాశక్తి హెచ్చరించింది. క్షామ బాధ [illegible] కొంతవరకైనా తగ్గించడానికి అవలంబించవలసిన నివార [illegible] గురించి పదేపదే సూచించాము. కాని, మా [illegible] ప్రభుత్వ నిరంకుశోద్యోగుల చెవికెక్కలేదు. చెవిటి [illegible] శంఖం ఊదినట్లే అయింది.

మార్చి 31 వ తేదీన కర్నూలులో, అంతకుపూర్వం రెండు రోజులనుంచి మార్కెటులో బియ్యం దొరకక, కరువు దోపిడీలు జరిగాయని వార్తలు వచ్చాయి. ఇంతవరకు 48 అరెస్టులు జరిగాయి. జిల్లా కమ్యూనిస్టు ఆర్గనైజరు, కామ్రేడ్ పుల్లారెడ్డి కూడా అరెస్టు చేయబడ్డాడు. కర్నూలు కరువు దోపిడీలు, [illegible] ప్రళయానికి చిహ్నం మాత్రమే. పండించిన రైతుల [illegible] మధ్య తరగాంధ్ర చేతుల్లోకి పోయింది. [illegible] ఇప్పటివలె పంటలుపోయిన రాయలసీమ ప్రాం[illegible] పంటపండిన ప్రాంతాలలోకూడా విషమపరిస్థితులు [illegible]. వీనిని లాఠీలంతాచేయడానికి, ప్రజాసామాన్యానికి [illegible]లైనా అందజేసి, ఆర్థాకలినైనా తీర్పడానికి ప్రభుత్వం [illegible] చేసింది.

ప్రభుత్వం ఇప్పటికి అవలంబించిన మార్కెటింగు విధానం, [illegible] నివారణకు తోడ్పడలేదు సరిగదా, మరింత పాడుచేసింది. [illegible] బియ్యం అధికంగా పండే కృష్ణా, గోదావరి, తం[illegible]నుండి వ్యాపారస్తులు బియ్యం రవాణా చేయడాన్ని [illegible] నిషేధించింది. కోసి, పండిన జిల్లాలలోని అదనపు [illegible] కాని, కరవుప్రాంతాల ప్రజలకు అందజేయడానికి [illegible] చేస్తూండా [illegible]. పర్చేజింగ్ [illegible] మాత్రం నియమించింది — ఈ డిపార్టుమెంటు [illegible] వ్యాపారాన్ని అరికట్టిందేగాని, ప్రజలకు ధాన్యాన్ని సనఫరా [illegible] పూర్తిగా విఫలమైంది. అందుచేతనే పండని ప్రాంతాలలో ప్రజలకు ఆహారపదార్థాలు కరువయ్యాయి. ఆకలిమం[illegible]లేక, దోపిడీలు జరుగుతున్నాయి. నిరంకుశాధి[illegible] శాంతి భద్రతలను కాపాడటానికని నిర్బంధవిధానాన్ని [illegible]గించుతున్నారు. ప్రభుత్వపు చేతగానివిధానంవలన ఏర్పడిన [illegible] అసంతృప్తిని, పోలీసు లాఠీలు, అరెస్టులు, మరింత హెచ్చు చేస్తున్నాయి. ఉదహరణకు కర్నూలు అరెస్టులు ఎంత వివక్షతా రహితంగా వున్నాయో చూడండి. స్త్రీలు, ప్రభుత్వ గుమాస్తాలు అరెస్టుచేయబడ్డారు. క్షామ నివారణకు, దేశశాంతిని కాపాడి, దేశ రక్షణను బలపర్చడానికి, కృషిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజరు కామ్రేడ్ పుల్లారెడ్డి అరెస్టు చేయబడ్డాడు. ఈ విధమైన నిర్బంధ విధానం దేశశాంతిని కాపాడదు సరిగదా, ప్రజా అసంతృప్తిని హెచ్చుచేస్తుంది. ప్రజా యిబ్బందులను నివారించడానికి కృషిచేస్తున్న ప్రజా సేవకులను నిర్బంధించడంవల్ల, ఆకలిమంటలతో బాధపడుతున్న ప్రజలకు నాయకులులేక, ఇట్టి ఆకస్మిక సంఘటనలు మరింత హెచ్చుతాయి. కాన కామ్రేడ్ పుల్లారెడ్డినీ, ఇతర ప్రజాసేవకులను వెంటనే విడుదలచేయాలి.

అసలు నిర్బంధ విధానం క్షామంవల్ల ఏర్పడిన విషమ పరిస్థితులను తొలగించడానికి మార్గంకాదు. మీ ప్రజలకు జీవితావసరాలను సప్లయిచేయాలి. అపుడే దేశంలో సంతృప్తి, శాంతి ఏర్పడుతుంది. జపాన్ దుండగీడుల నెదుర్కొడానికి, దేశ రక్షణను బలపర్చడానికి ప్రజలు సన్నిద్ధులవుతారు. ఈ సత్యాన్ని గమనించనంతకాలం, నిరంకుశాధికారులపై ఆధారపడి కూర్చున్నంతకాలం ప్రభుత్వం, విషమరూపం దాల్చుతున్న ఆహార సమస్య పరిష్కరించలేదు.

ఈ సంవర్భంలో అధిక లాభాలకొరకు ధాన్యాన్ని కొని విల్వ చేసిన వ్యాపారస్తులను, భూస్వాములను హెచ్చరించవలసినుంది. బియ్యం అధికంగా పండింపబడుతున్న కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలో సైతం, పండించు వీద, మధ్యతరగతి రైతులనుండి దళారులు, భూస్వాములు ధాన్యాన్ని కొనివేశారు. వీరు ధాన్యాన్ని విల్వచేసి, విపరీత లాభాలను పొందాలని వేచివున్నారు. ఇట్టివారి ప్రోత్సాహంతో మద్రాస్ అగ్రికల్చరల్ అసోసియేషన్ స్థాపించబడింది. వీరు గుంటూరు జిల్లాలోనూ, నెల్లూరు జిల్లాలోనూ, రైతులపేరుతో సభలుజరిపారు. నెల్లూరుసభలో, అధికలాభాలకోసం నిరీక్షించుతున్న యీ భూస్వాములు, వడ్ల ఖరీదు, 150–200 లు వుండాలని ఉపన్యసించారు. ఆ విధంగా ధర నిర్ణయించాలని, జస్టిస్‌పార్టీ ప్రముఖుడైన బెజవాడ రామచంద్రారెడ్డి నాయకత్వాన రాయబారంకూడ వెళ్లారు. వ్యాపారస్తులు, భూస్వాములు, రైతులవద్దనుంచి వడ్లను పుట్టి 1కి 90–100 రూపాయిల చొ॥ కొన్నారు. నేడు వీరు రూ 150 పైగా అమ్ముకొని ప్రజలను దోచుకోవాలని ప్రయత్నించుతున్నారు. అందుకు ప్రభుత్వోద్యోగులను తమ వైపు త్రిప్పుకోవాలని ప్రయత్నించుతున్నారు. వీరి ప్రయత్నాలు ఫలించితే ఆహారసమస్య మరింత తీవ్రరూపం దాల్చుతుంది.

మద్రాసు గవర్నరు సలహాదారు, సర్ జార్జిబోగ్, తన గుంటూరు ఉపన్యాసంలో "ఇతర రాష్ట్రములలోవలె వస్తువుల ధరలీరాష్ట్రమున అంతగా హెచ్చలేదు. ఆహార పదార్థముల సప్లయి విషయమును ప్రభుత్వమాలోచించుచున్నారు. తొందరపడి ఏవిధమగు చర్యను దీసుకొనరా"దని చెప్పాడు. ఈ ఉపన్యాసంవల్ల అధికలాభాలకొరకు పొంచివున్న వ్యాపారస్తులు, భూస్వాములు, తమ ఆటను జయప్రదంగా సాగించడానికి ప్రభుత్వోద్యోగులను తోడుచేసికోగల్గుతారా అనే సందేహంకల్గుతుంది. ఒకవైపున ఆకలిమంటలకు ఆగలేక, కరువుదోపిడీలకు దిగుతున్న కష్టజీవులైన ప్రజలపై లాఠీలు, తుపాకాలూ గురిజేస్తూన్న ఉద్యోగులు, రెండోవైపున ప్రజాసామాన్యాన్నంతనూ అధికలాభాల ద్వారా దోచుకొంటున్న భూస్వాముల, వ్యాపారస్తుల [illegible] లొంగడం దారుణం. ఆకలివల్ల జరిగిన కరువుదోపిడీలకు మందు నిర్బంధవిధానంకాదు. ఆకలిని తీర్చడానికి ఆహార పదార్థాల సప్లయి కావాలి. అపుడు కరువుదోపిడీలు వాటంతటవే ఆగిపోతాయి. అధిక లాభాలద్వారా ప్రజలను దోచుకుంటున్న తిండిదొంగలకు మార్గం వదలడం, ఆహారసమస్యను పరిష్కరించడానికి మార్గంకాదు. అధికలాభాలను అరికట్టాలి. ప్రజా ప్రతినిధులతో కూడిన ఆహారకమిటీలద్వారా ఆహారపదార్థాలు ప్రజలందరికి అందునట్లు చూడాలి. పండించే రైతునుండి కొన్న ధాన్యం, వినియోగించే ప్రజలకు అందునప్పటికి, నూటికి 10 కంటె ఖరీదు పెరగకుండా చూడాలి. రవాణా సౌకర్యాలు వృద్ధిచేసి, పండిన ప్రాంతాలనుండి కరువు ప్రాంతాలకు ధాన్యాన్ని వెంటనే రవాణా చేయపూనుకోవాలి.

ఈ పనులన్నీ, కర్రపెత్తనం చేయడం మాత్రమే ఎరిగిన నిరంకుశోద్యోగులు చేయలేరు. ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న ప్రజాప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వాలు రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ఏర్పడినపుడే, ఆహారసమస్య సర్వతోముఖంగా పరిష్కరించ బడుతుంది. కాని, జాతీయ ప్రభుత్వం లేదని నిరుత్సాహంతో, కరువు నానాట తీవ్రమవుతూంటే ప్రజాసేవకులు చూస్తూకూర్చోకూడదు. జపాన్‌దుండగీడులు మన దేశంపై దాడికిపొంచివున్న యీసమయంలో దేశంలో కరువు దోపిడులు, అరాజకం, ప్రబలితే ఎంత ప్రమాదమో వేరే చెప్పనక్కరలేదు. మనదేశ రక్షణ కొరకే మనం ఆహార సమస్యను పరిష్కరించాలి. ప్రజలను సమీకరించి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ప్రజాసేవకులే ఆహారసమస్య పరిష్కారానికి తోడ్పడాలి. ఆహార కమిటీల ద్వారా తిండి దొంగలను బట్టబయలు చేయాలి, ప్రజలకు ఆహారం అందునట్లు చూడాలి. అందుకు ఆటంకాలు కల్గించే నిరంకుశోద్యోగుల చర్యలు బట్టబయలు చేయాలి. వీటిద్వారానే మనం ఆహారసమస్య పరిష్కారానికి తోడ్పడగల్గుతాము. జయప్రదంగా క్షామాన్ని తొలగించగల జాతీయ ప్రభుత్వాన్ని కూడా సాధింపగల్గుతాము.

అలిపూర్ జైలు పరిస్థితి

ఈమధ్యనే జైలునుంచి విడుదలై వచ్చిన కామ్రేడ్ యమ్. వరంపామయ్యగా రిలా రాస్తున్నారు:

"అలిపూర్ జైలులో ఈమధ్య 10 రోజులను డి మంది ఆహారం సప్లయి చేయడంలేదు. మంచి బియ్యం వాడటంలేదు. ఇదైనా పొట్టకు చాలినంత యివ్వడంలేదు. ఈమధ్య తూకంవేస్తే, ఉదయం అన్నం ముద్ద 4 ఔన్సులు, సాయంత్రం ముద్ద 3 ఔన్సులు తగ్గింది.

ఇక నీటి సప్లయి విషయం ఇంతకన్నా దుర్భరంగా వుంది. స్నానాల మాట అటుంచి, చిన్న శంచాలు కడుక్కోడానికయినా నీళ్లు దొరకడం లేదు. నాలు గయిదు రోజుల కొకసారి నీళ్లు దొరికితే, అదే పదివేలని వస్తోంది.

వీటన్నిటికీ మించింది హాస్పిటల్ సంగతి వైద్య సహాయం సున్న అనే చెప్పాలి. వ్యాధి ముదిరేవరకు అలాగే వుంచి, తీరా ప్రాణంమీదికి వచ్చేసరికి ఏదో ఇస్తారు. ఎంత మొత్తుకున్నా వినే దిక్కు కనబడదు

ఈ పరిస్థితులు తొలగిపోయి, ఖైదీలకు, మానవ సమాజానికి తగిన సౌకర్యాలుకలిగేలా చేయాలి."

ఇందుపల్లిలో కిరసనాయిల్ పంపకం

ఇందుపల్లి (కృష్ణాజిల్లా) గ్రామంలో మహిళా, యువజనసంఘ సభ్యులు, కిరసనాయిల్ సమస్య పరిష్కరించడానికి పూనుకున్నారు. 800 ఇండ్లకూ లెక్కలు వేసి, ఒక్కొక్క ఇంటికి రేషన్‌కార్డు లిచ్చారు. కిరసనాయిలు వచ్చినరోజున, ఈ సంఘసభ్యులు డిపోదగ్గరకు వెళ్ళి, కార్డులప్రకారం అందరికి కొలిపిస్తున్నారు దీనివల్ల ఈ సంఘాలంటే మంచి ఉత్సాహం ప్రజల్లో వ్యాపించింది 40 మందికన్నా ఎక్కువమంది స్త్రీ సంఘసభ్యులుగ చేర్చుకోలేము అని అనుకొంటున్నవారికి, నూరు మంది నయినా చేర్చుకోగల్గే అవకాశం లభించింది. యువజన సంఘానికి కూడా మంచి ఉత్సాహం కలిగింది. ప్రజాసేవద్వారానే ప్రజాసంఘాలు బలపడగలవనడానికి ఇదొక నిదర్శనం.

గవళ్ళపాలెంలో ఆహారసభ

గవళ్ళపాలెం (ఒంగోలు తాలూకా)లో, గతమాసం 30 వ తేదీని 126 మంది పురుషులు, యాభై మంది స్త్రీలు కలిసి ఆహారసభ జరిపారు. (అహారు జనాభా 460.) ఈ సభలో ఆయుదారుగురు సభ్యులుగల ఆహార కమిటీని ఎన్నుకున్నారు. పదిమంది వాలంటీర్లదళం ఏర్పడింది. గ్రామంలో వున్న నిలవ గింజలను, గ్రామానికి ఎంతధాన్యం, కిరసనాయిలు, కావలసి వుంటుందో లెక్కలు తయారుచేశారు.

యుద్ధ అలవెన్సు ఎక్కువ కావాలి

కాకినాడ మునిసిపల్ వర్కర్సు అండ్ ఎంప్లాయీస్ సంఘంయొక్క నిరంతర ఆందోళన ఫలితంగా, ఏప్రెల్ మొదటి తేదీని, ప్రభుత్వ ప్రకటన ప్రకారం 6 1/2 రూపాయిలు యుద్ధ అలవెన్సు నవరణకు, ముట్టింది. కాని, ధరలు ఇంకా విపరీతంగా పెరిగిపోయిన ఈరోజుల్లో 12 రూపాయిల అలవెన్సు ఇస్తేనేగాని చాలదని ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావడానికి నిశ్చయించుకున్నారు.

ఈనెల 25 వ తేదీని ఈసంఘంయొక్క కాకినాడ బ్రాంచి సమావేశం జరుగుతుంది

కయ్యూరు కామ్రేడ్స్ జిందాబాద్

(కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య)

కయ్యూరు కామ్రేడ్స్‌ను ఉరితీశారు బ్రిటిష్‌సామ్రాజ్యవాదుల చేతులలోనుండి ఈ పాసిస్టు వ్యతిరేక వీరులను [illegible] రక్షించుకోలేక పోయాం. భారత స్వాతంత్ర్య [illegible] ప్రథమ కమ్యూనిస్టు [illegible]. వారిత్యాగం [illegible] కమ్యూనిస్టులకు, స్వాతంత్ర్య యోధులకు, [illegible]

[illegible] కమ్యూనిస్టు సమావేశానికి కామ్రేడ్ జోషితో వెళ్ళాను. 'కయ్యూరు కామ్రేడ్స్ జిందాబాద్' అను నినాదం, ఆ 700 మంది పార్టీ ప్రతినిధుల సమావేశంలో ప్రతిధ్వనించింది. పులకాంకితా ఆవేశంతో [illegible], కయ్యూరు కామ్రేడ్స్ మలబార్ [illegible] హత్తుకుపోయాను.

కామ్రేడ్ జోషితో ఈవీరుల దర్శించే భాగ్యం [illegible] కలిగింది. కననూర్ సెంట్రల్ జైలులో, ఉరి గదులలో, [illegible] మన కామ్రేడ్సు. [illegible] కామ్రేడ్ [illegible] కామ్రేడ్ కృష్ణపిళ్ళె, నేను, కామ్రేడ్ రాయ [illegible] పిలబడ్డాం. అన్ని రాష్ట్రాలనుండి. అన్ని [illegible] వచ్చిన సందేశాలను 200 వారి [illegible] [illegible].

●

[illegible] జోషి గద్గదస్వరంతో వారిరిఇలా ఉద్బోధించారు: "మీకోసం, మిమ్ముల రక్షించడానికి, కమ్యూనిస్టు పార్టీ తన శక్తికొలది పనిచేసింది. పార్లమెంటులో ప్రశ్నలు మన సోదరపార్టీ వేసింది మీ తరఫున ప్రివీకౌన్సిల్‌లో వాదించింది. [illegible] [illegible]. కాని, మిమ్ముల రక్షించగలమని ఎక్కువ ఆశలేదు. మీ త్యాగం మా కందరికి ఆదర్శ[illegible] ప్రజలు. "కయ్యూరు కామ్రేడ్స్ [illegible]" నినాదాన్ని ఉచ్చ స్వరంతో మారుమ్రోగిస్తున్నారు. మీరు ఏ ఆదర్శం కోసం, ఏ నూతన [illegible] కోసం, చనిపోతున్నారో, ఆ ఆదర్శాని కోసం, [illegible] కోసం, మేము మా ప్రాణాలను సడలుగావక పనిచేస్తామని వాగ్దానం చేస్తున్నాం. [illegible] భారతదేశాన్ని రక్షించాలనే మీ [illegible], మేము ఆచరణలో పెడతాం. మలబారు పార్టీ 3000 సభ్యులతో, 6000 వాలంటీరులతో, 10000 కిసానుసంఘ సభ్యులతో 40 000 కార్మిక [illegible] సభ్యులతో, 3000 స్త్రీ సంఘ సభ్యులతో, 6000 [illegible] సభ్యులతో, మీకీ సందేశాన్ని పంపింది. [illegible] మేము మీ తలిదండ్రులవద్దకు వెళ్తున్నాం. [illegible] మీవలె పరిచర్య చేస్తాం. వారికి ఎట్టి కొరతలేకుండా చూస్తాం."

●

ఆ నలుగురు వీరులు, సంతోషంతో మాతో ఇలా అన్నారు: "మేము ఉద్యమంలో చేరినప్పుడు, చావుకు తయారయే చేరాం. చనిపోవడానికి మేము భయపడడం లేదు. మా విచారమంతా, మన ఆదర్శం కోసం ఒక్క పర్యాయం మాత్రమే చనిపోగల్గుతున్నాం, అనేక సార్లు చనిపోలేముగదా అని మాత్రమే. మా దేహాలు [illegible]. కాని, మేము ఏ ఆదర్శంకోసం చనిపోతున్నామో అది అమరం. కాబట్టి మేమెప్పటికి మరణించం." [illegible] ఎత్తి, కమ్యూనిస్టు వందనం గావించారు. మేము కమ్యూనిస్టు వందనం గావించి, ఆవీరుల కరస్పర్శనం [illegible] వారి స్వరంలో గద్గదిక లేదు. వారి ముఖంలో విచారంలేదు. మృత్యుభయమే మాకు కనబడదు. వీరు కమ్యూనిస్టు అంతర్జాతీయ పార్టీకి తగిన వీరులు-ఆదర్శప్రాయులన్నారు జోషి.

ఆరోజు సాయంత్రం — మార్చి 29 సాయంత్రం: 1931 లో, భగత్సింగును ఉరితీసినరోజే ఆది—కామ్రేడ్ జోషితో కయ్యూరు గ్రామానికి, 6 మైళ్ళు నడిచి వెళ్ళాం వారి కుటుంబాలను కలుసుకున్నాం కామ్రేడ్ జోషి వారి నుద్దేశించి ఇలా చెప్పాడు:

మీ గ్రామానికి రాగలగడం మాకొక మహా భాగ్యం. మీ ముద్దు కొడుకులు, మీ దేశంకోసం, మీ ప్రజకోసం, పాటుబడ్డారు. దేశం స్వతంత్రంగా వుండాలని; రైతులు తలా కొంత భూమిని కలిగి, ఆకలి బాధలనుండి విముక్తి పొందాలని; కార్మికులకు పొట్టనిండేతిండి దొరకాలని; దేశంలోని బాల బాలికలకు మంచి విద్య లభించాలని కోరి కృషిచేశారు; మీబిడ్డలు. ఈఆశయాలు ప్రజలందరి ఆశయాలు—అమర ఆశయాలు! ఇటువంటి ఆశయాలకోసం కృషిచేసే యోధులకు చావులేదు.

మీ పూర్వులలో యిలాంటి యోధులు ఉద్భవించారు; వారినిగురించి పురాణాలలో విన్నాము. కాని, కళ్లార మీలాంటి యోధుల్ని చూచారా? మీ కడుపున పుట్టిన యోధుల్లాంటివారిని, మీ ఈ ముసలిప్రాయంలో నయినా చూచారా?

మీరు నష్టపోతున్న దేమీలేదు! కమ్యూనిస్టు పార్టీసభ్యులమైనమేము 18,000 మందిమి మీ బిడ్డలమే! ఏ ఆశయాల కోసం, మీ పుత్రులు ప్రాణాల నర్పిందారో, ఆ మహదాశయాలకు మాజీవితాలను అంకితం చేశాం. మీకు జీవించి వుండంగానే, ఈ ఆశయాలు సిద్ధించి; మనకు స్వాతంత్ర్యం రాకపోవచ్చును. కాని, మీ బిడ్డల జీవితకాలంలో ఇది తప్పక సిద్ధించుతుంది!

దేశం నాలుగుమూలలనుంచి వచ్చిన జోహారు పత్రాలను మీ పుత్రుల కివేళ ఇచ్చాము. ఈనాడు అన్ని కుటుంబాలకన్నా పెద్ద కుటుంబం కమ్యూనిస్టు పార్టీ. ఆ పార్టీకి చెందిన మీపుత్రులు, మా అందరి ముద్దు బిడ్డలు మే మీనాడు 18,000 మందిమి వున్నాము. మీ నలుగురు కుమారులు మాఅందరి ప్రేమను చూరగొన్నారు. అంతకన్నా మాకు ప్రేమపాత్రులు మరెవ్వరూ లేరు. మూడు లక్షల రైతు సోదరులు మీ పుత్రుల్ని తమ పుత్రులుగ భావిస్తున్నారు; రెండు లక్షల కార్మికులు మీ బిడ్డల్ని తమవారిగ ఎంచుతున్నారు; 25 వేల స్త్రీలు వారిని తమ అన్నదమ్ములుగ, తమ ముద్దు బిడ్డలుగ ప్రేమిస్తున్నారు; 25 వేల విద్యార్థులు వారిని ఆదర్శ యోధులుగ గౌరవిస్తున్నారు; ఏడు వేల బాలసంఘ బాలురు, మీ కుమారులవలె జీవించడమే తమ జీవితాశయంగా పెట్టుకున్నారు. వీరందరూ కయ్యూరు కామ్రేడ్స్‌కి తమ జోహారులను తెలియజేస్తూ, తమ ప్రేమ, గౌరవాలను, పత్రికలిస్తూ, కానుకలు పంపారు. వాటి నన్నిటిని నేను తీసుకువచ్చాను.

మీరు విచారించవలసిన దేమీలేదు. అలాంటి యోధులను కన్నతల్లులు, మీరు గర్వపడాలి. ఎందరో తల్లులు బిడ్డల్ని కని పెంచారు. కాని, ఏ తల్లికూడా ఇంతకన్నా మేలయిన యువకరత్నాలను తన పొత్తిళ్ళలో పెంచలేదు. ఇంతకు మించిన జాతియోధులను 'నాయనా' అని పిలిచే భాగ్యానికై తపస్సు నోచుకోలేదు.

(కయ్యూరు కామ్రేడ్సు భార్యల నుద్దేశించి) చెల్లెల్లారా—మీరు, విచారాన్ని దిగమింగి, అంతా ఓర్చుకోవాలి. మీ భర్తల త్యాగం వారి నెంతో గౌరవనీయులను చేసింది. వారికే కాదు, మన మాతృదేశాని కంతటికీ కీర్తిని తెచ్చింది వారి త్యాగం, ఈ కీర్తికి, గౌరవానికి ఇప్పుడు వారసులు మీరే.

★

వీడ్కోలు కామ్రేడ్స్

ప్రజాప్రతిష్టకు — దాస్యవిముక్తికి
పోరాటంలో — మీ ప్రాణాలొడ్డార్!
పొంగేపొంగే — యౌవనహృదయాల్
జంకక గొంకక — మీ సర్వస్వం
ఆశయసిద్ధికి — అర్పించారోయ్!
అర్పితప్రాణాల్ — స్తుతించెరోజులు
రానున్నాయోయ్—త్వరలోరానున్నాయోయ్!
నిరంకుశత్వం — నిర్మూలంబయి
ప్రజాశక్తులే — విజయంబొందే
సమయంబెంతో — కాలంలేదోయ్
వీడ్కోల్—కామ్రేడ్స్—వీడ్కోలోయ్!
మహోత్కృష్టమౌ — మార్గాల్‌పట్టార్
అనుసరించెదము — మీ అడుగుజాడలను
స్వతంత్రసౌఖ్యాల్—సాధించేందుకు
ప్రాణాలొడ్డీ — పోరాడుమమోయ్
మీ మృతిస్మృతిగా — మాప్రతిజ్ఞ ఇదియోయ్!!

★

భయమన్నది తను కేకోశానా లేదని మన కయ్యూరు యోధులు ప్రజలందరికి తెలియజేయుమన్నారు, పవిత్రాశయంకోసం, అచంచల ధైర్యంతో, అన్నిటినీ ఎదుర్కొంటామన్నారు. గతరెండేళ్లనుంచి జైలుకృలో మ్రగ్గి, ఈనాడు మృత్యువు నెదుర్కొంటూ కూడా, అంతటినీ నిబ్బరంతో, అంత ధైర్యంగా, వున్న యువకుల్ని నేనింత వరకు చూడలేదు.

బ్రతికున్నంతకాలం మీ కుటుంబానికి గౌరవంతెచ్చారు. చనిపోతూ ఈనాడు మీకూ, మీ దేశానికి, శాశ్వతకీర్తిని విడచి పోతున్నారు.

ఏ తల్లికైనా, ఏ తండ్రికైనా, అంతకన్నా కావలసిం దేముంది!

వారి కృషిని మీరు కొనసాగించాలి మీరంతా కిసాన్‌సభలో చేరి పని చేయాలి వారి తల్లులూ, భార్యలూ, మహిళాసంఘాల్లో చేరి, స్త్రీజాతి అభివృద్ధికి కృషిచేయాలి. పసివాడు బాల సంఘాల్లో చేరాలి. మన కయ్యూరు యోధులు, తమ కండల్ని కరిగించి, రక్తాన్ని ధారపోసి, ఈ సంఘాలను నిర్మించారు. ఈనాడు వీటిని మనచేతుల్లో విడిచి పోతున్నారు స్త్రీలు, రైతులు, ఒకసారి సంఘటితమయితే, ఇక వారికి అసాధ్యమన్నది వుండదు ఈ ఫలితాన్ని పొందడంకోసమే మన యోధులు జీవితమంతా వెచ్చించారు.

వారు మీఋణం చెల్లించి వెళ్ళిపోతున్నారు. వారి సహోదరులమయిన మేము 18000 మందిమి మా విధిని నెరవేరుస్తామని శపథం చేస్తున్నాం. మీకు అవసరం వచ్చినప్పుడు ఒక్క మాట కబురుపంపించండి—మా శక్తికొలది మీ అవసరాలను తీరుస్తాము."

జోషి సందేశంతో అందరికండ్లు [illegible] అయ్యాయి. కయ్యూరు కామ్రేడ్సు [illegible] వున, కుంజంబు నాయర్ తండ్రి కామ్రేడ్ [illegible] పులిచర్మం, స్మారక చిహ్నంగా ఇచ్చారు. భార హృదయాలతో, కయ్యూరు కామ్రేడ్స్‌ను రక్షించుకోలేక పోతున్నామనే హృదయ[illegible] కయ్యూరు గ్రామాన్ని వదిలాం.

మరణసమయంలోకూడా మాతృదేశ తలపే

"ఖ్రితికుంటే బలుసాకు తినవచ్చు [illegible] వాళ్లం కాదు మేము. ప్రియ మాతృదేశా[illegible]స్టులబారినుండి కాపాడుతూ ప్రాణాలను [illegible] చేసి, జన్మ సార్థకం చేసుకోవాలని [illegible]న్నాం. చేతికి దొరకిన శత్రువుల నందరిని [illegible] మార్చే అవకాశం లేక, వాళ్ళ [illegible] భగ్నం చేయగలగకుండా చనిపోవడం [illegible] నిష్ప్రయోజకమైన చావే మాకు ఆరా[illegible]స్తుంది.

సైనికాధికారులు "ఆ త్యాగ [illegible] ఏర్పరచి, అతి ప్రమాదకర ప్రదేశాలకు [illegible] చుకొన్నట్లయితే, మేమందుకు అర్హులమని [illegible] భావించినట్లయితే, కమ్యూనిస్టు కార్య[illegible] మే మందుకు సిద్ధపడతాం." అని కయ్యూరు కామ్రేడ్స్ అగస్టులో కామ్రేడ్ జోషికి [illegible]

మాతృదేశ సేవాదీక్షకు ఇంతకన్న గొప్పనిదర్శనం ఏ దేశ చరిత్రలో కనబడగలదు? [illegible] ఇలాంటి యోధుల్ని జైళ్లలో [illegible] వునా ప్రాణాలు తీయగలర. కాని, మా[illegible] మాసేవ సరా. ఈ దేశం, ఈ ప్రజ [illegible] సంగతి. వీటిని కాపాడుకోవలసిన కర్తవ్యం [illegible] దన్న విషయం. వీరు మరచిపోయేలా [illegible] నిరంకుశ పాలకులు!

●

మరొక జాబులో ఆ యోధు లిలా రాశారు:

"మాతృదేశ ఘనతను గురించి పాటలు పాడుకుంటూ ఈజైలులో ఆనందంగా కాలం గడుపుతున్నాం. ఫాసిజాన్ని నాశన చేసి, ప్రపంచంలో [illegible] మీదట దురాక్రమణ భయం లేకుండాను, దుర్బల రాజ్యాలమీద బలంగల రాజ్యాల ఒత్తిడిలేకుండాను చేయాలనే దీక్షతో యుద్ధ చేస్తూన్న మిత్రరాజ్య ప్రజల పక్షానికి భారత ప్రజలను తేవడంకోసం మన కామ్రేడ్స్ శక్తినంతటిని వినియోగిస్తున్నారని వినికేమితో ఆనందించాం. ప్రపంచప్రజలు విజయం పొందుతారని, భవిష్యత్ ప్రపంచం శాంతి సుఖాలతో విలసిల్లుతుందని పూర్తిగా నమ్ముతున్నాము"

ప్రజల శాంతి, సుఖం తలపేగాని, తమనుగురించి ఆలోచనలు ఎక్కడా కనబడవు ఈఆదర్శ యోధులలో.

●

మలబారుప్రజల తరఫున ఈయోధులకు జోహారు సందేశం పంపుతూ కామ్రేడ్ కృష్ణపిళ్ళె ఇలారాశాడు: "తమ విధులను నెరవేరుస్తూ ప్రాణాలను త్యాగం చేసే యోధులను గురించి ఏ బోల్షివికూ కన్నీళ్ళు కార్చడు. తల్లి దేశ విముక్తికోసం, సోదర ప్రజల స్వాతంత్ర్యం కోసం పోరాడే కమ్యూనిస్టులం, సంతోషంతో మృత్యువు నెదుర్కొంటాం—ఒక్కసారేకాదు, వందసార్లయినా సరే!

మీ పవిత్ర స్మృతి మమ్మల్నెప్పుడూ కార్యదీక్షకు ప్రోత్సహిస్తూంటుంది కామ్రేడ్స్— ఇదే మా ప్రతిజ్ఞ. మీరు విడచిపోతూన్న దేశభక్తియుత కార్యకలాప నిర్వహించడంలో మా ప్రాణాలనయినా త్యాగం చేయడానికి సిద్ధంగా వున్నాం!"

భారత ప్రజాపార్టీల ఐక్యతను

[illegible]

జాతీయ వాంఛను నిరాకరించడానికి, తమ దోపిడిని కొనసాగించడానికి, మిగిలిన ఆయుధం ఒకటే— కాంగ్రెసూ, గాంధీజీ, ఫాసిస్టు అనుకూలు రనడం; అనేకుతో జాతీయోద్యమాన్ని అణచివేయడం, భారతీయులలో ఐక్యత లేదనే అపేక్షతో తమ సామ్రాజ్య దోపిడిని కొనసాగించడం.

తందాన - తాన గాళ్లు

మ్యూనిక్ ద్రోహంలో పాల్గొన్న అమెరీ మాటలను నమ్మేవాళ్లందరు ఇతని భాగోతం చూచి హర్షించేవారందరు అందుచే క్రొత్త హంగువాళ్లు కావాలి. ఈ సారి పార్లమెంటు చర్చలో, లేబర్‌పార్టీ నాయకులైన మిస్టర్ ఆమ్మన్, రిడ్లీ, మేజర్ అట్లీలు, అమెరీకి జిక్కులు వాయించారు. కార్మిక వర్గానికి ద్రోహులైన యీ జహనా లేబర్ నాయకులు బ్రిటిషు సామ్రాజ్య దోపిడికి తాము ఆఖరి సంరక్షకుల మని రుజువు చేసికొన్నారు. డిప్యూటీ ప్రధాని అయిన మేజర్ అట్లీ చర్చను ముగించుతూ, అన్నిపార్టీల ప్రతినిధులూ ఒకే దృక్పథాన్ని వెల్లడించనందుకు చంకలు గుద్దుకున్నారు. కాంగ్రెసు కుట్రను అణచివేయడానికి ఇండియా ప్రభుత్వం అవలంబించిన చర్యలకు అమో [illegible]

రాజకీయ పార్టీలకు, వర్గాలకు, ప్రాతినిధ్యం వహించాలి. ఒక్క రాజకీయ నాయకునిచే (గాంధీజీ) నియమించబడేది జాతీయ ప్రభుత్వమనిపించుకోదని, వైస్రాయి ఉపదేశాలు వ్రాశాడు. రాయబారం అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం వహించడంలేదు. కాబట్టి, గాంధీజీని కలనికుంచే వచ్చే లాభం ఏమీలేదని, అనుమతి నిరాకరించాడు. పైగా, భారతదేశాన్ని జపాన్ దురాక్రమణనుంచి రక్షించే బాధ్యత తమపై వున్నంత కాలం, దేశంలో శత్రువుకు అనుకూలపడే కల్లోలాలకు, యుద్ధకృషి కుంటుపడే పరిస్థితులకు అవకాశాలను యివ్వమని చెప్పాడు.

వైస్రాయి లిన్‌లిత్గో వాదన, ఇండియామంత్రి అమెరీ వాదనకు ప్రతిధ్వని మాత్రమే. ఒకవైపు, జాతీయ ప్రభుత్వ మేర్పరచడానికి వివిధ పార్టీలమధ్య ఐక్యత లేదంటూ, తామే అట్టి ప్రయత్నాలకు అడ్డు తగులుతున్నారు. ప్రధాన రాజకీయపార్టీ నాయకులను జైళ్ళలో బంధించి, వారితో కలిసికోడానికి ఎవరికీ అవకాశమివ్వడం లేదు. అలా అవకాశమిస్తే, జాతీయైక్యతకు మార్గమేర్పడి, తాము అడక త్తెరలో చిక్కుతామని యీ సామ్రాజ్య విరంకుశాధికారుల భయం.

మరో పుల్ల

ఈసారి వైస్రాయి తన వాదనలో విస్మరించిన ప్రతినిధులు, సంస్థాన ప్రతినిధులు, రాయబారాన్ని బలపరచడంలేదని కారణం చూపారు. ఇదివరదాకా అరిగిన "ముస్లిం అనమ్మతి" అనే వాదన యింకెంతో కాలం నిలువదనే భయం సామ్రాజ్యవాదులకుంది.

సామ్రాజ్యవాదులు కోరుటలేదు

దాన్ని తెలిపారు. భారత రాజకీయ పార్టీల నిరంకుశ విధానాలను అమనరించుతున్నందుకు కల్లిబొల్లి కన్నీళ్లు కార్చారు. క్రిప్స్ సూచనలు యింకా అలాగే నిలచి [illegible]

ఏమంటే ముస్లింలీగ్ నాయకులు, ముస్లిం జాతులకు స్వయంనిర్ణయ హక్కును కోరుతూ, భారత స్వాతంత్ర్యాన్ని కూడా కోరుతున్నారు. అందుచే వారిపై [illegible]

అనలు రహస్యం

[illegible]

వైస్రాయి 'ససేమిరా!'

[illegible]

అతనికంటే మనుడు అచంటమల్లన్న

[illegible]

లీగ్ బోల్తా కొట్టదాడు

[illegible]

కామ్రేడ్ మద్దుకూరి చంద్రశేఖరరావు

వేసవి యుద్ధాలకు రెడార్మీ సన్నాహ మవుతూంది

★

[illegible]

దక్షిణరంగంలో

[illegible]

జర్మను సేనల స్థితి

[illegible]

బ్రిటిష్ సేన విజయం

[illegible]

ఎన్నదగిన విజయాన్ని సాధించింది. దక్షిణ ట్యునీషియాలో, జర్మనులకు ప్రధానమైన రక్షణ మారెత్ దుర్గశ్రేణి. 8 వ సేనతో ఈదుర్గశ్రేణిని ముట్టడించి, బ్రిటిష్ సేన గతమాసం చివరిరోజుల్లో దీనిని పూర్తిగా స్వాధీనం చేసుకొంది. అష్టమసైన్యం ఎదుటది. దీనిని ఢీకొనకుండా, ప్రక్కచాటుగా విజృంభించి, ఈదుర్గాలను దాటి ముందుకు పోయిందని, ఆయుత్తి నెగ్గినట్లయితే, మారెత్ శ్రేణి జర్మన్లకు ఎందుకూ పనికి రాకుండా పోతుందని, గతవారం రాశాం. ఈ యుక్తి నెగ్గింది.

అక్కడనుంచి ముందుకు సాగిన బ్రిటిష్ సేనలు, గేబ్స్ అనే ముఖ్యపట్టణాన్ని ఆక్రమించుకొని, ఇంకా ముందుకు సాగాయి. రోమెల్ సేనలు దక్షిణ ట్యునీషియానుంచి తప్పించుకొని ఉత్తరానికి పారిపోడానికి అనువయిన ఒక్కదారి, ఈ గేబ్సుమంచే ప్రారంభమవుతుంది.

అదే సమయాన మధ్య ట్యునీషియాలో, కాసరీన్ మంచి సాఫ్సీ పోయే దారిలో ఉన్న ఫాయిద్ అనే ప్రదేశాన్ని అమెరికన్ సేనలు ఆక్రమించుకొని, దానికి దగ్గరే ఉన్న కైరోవాన్ అనే నగరంమీద దాడి [illegible]

కామ్రేడ్ తాపీ మోహనరావు

అటుంది సత్వర విజయాన్ని సాధించగల చర్యలను వెంటనే తీసుకోకుండాపున్నంతకాలం, ఇలాంటి నత్తనడకలు, ఉపన్యాసాలకు, ప్రజలదృష్టిలో అర్థంలేని వట్టి ఆర్భాటంకన్నా ఎక్కువ విలువ వుండదు. అంతే కాదు, ఇదంతా అభివృద్ధి నిరోధక సన్నాహాలనికూడా స్పష్టమవుతుంది.

అనలుమాట ఆలోచించరు

ఎదువల్లనంటే, భవిష్యత్ కాంతి సౌఖ్యాభివృద్ధులకు తొలిమెట్టు ఇప్పటి యుద్ధంలో సత్వర విజయం సాధించడమే. ఇందుకు వెంటనే చేయవలసింది ఆటు యూరప్‌లో రెండోరంగం ప్రారంభించడం, ఇటు ఏషియాలో జపానుమీద వెంటనే తీవ్రయుద్ధం ప్రారంభించడమూ ఏలాంటి షరతులు, సంకోచాలు లేకుండా తక్షణం జరగవలసిన పనులు ఈరెండున్నూ. బ్రిటిషు అమెరికన్ ప్రభుత్వ వర్గాలు ఎన్నిచేసినా ఈ పనులు మాత్రం చేయడంలేదు.

"ట్యునీషియా యుద్ధం ముగిసినతరువాత" అని రెండోరంగానికి ముహూర్తం పెట్టారు మొదట్లో. ప్రస్తుతమా యుద్ధం మిత్రరాజ్య సేనలకు అనుకూలంగా మారిన [illegible]

సంపూర్ణవిజయం కాదు.

[illegible]

అర్థంలేని ఆర్భాటం


[illegible]

పసిఫిక్కులో

[illegible]

బ్రిటిష్ పాలకవర్గం

[illegible]



ఆహారంకోసం అయిదువేల స్త్రీల ఆకలి యాత్ర

[illegible] అయిదు వేలమంది [illegible] మార్చి 17 వ తేదీని [illegible] అద్భుత ఘటన ఇది. చంకను చంటిబిడ్డలతో [illegible] తలనెరసి నడుం వంగిన ముసలులు, [illegible] ముసల్మాను స్త్రీలు [illegible] ఈ వదు [illegible] శాసనసభ సభ్యులను చూసి తమ విజ్ఞాపన [illegible] అకలిమంటలు వీరిచేంద [illegible] తమ మాతృదేశాన్ని, తమ ఆత్మగౌరవాన్ని [illegible] జాతి మత వయోభేదాలను మర [illegible] అందరూ ఒకటై ముందుకు రావాలనే దృఢ [illegible] వీరి విలా సంఘటితపరచింది. ఈ ఘటనపై [illegible] ఈ ఐక్యతను సుస్థిరం చేసుకోవాలి. [illegible] దీనిని విస్తరింపజేయాలనే వీరి [illegible] "హిందూ-ముస్లింలు ఏకమవాలి." "కాంగ్రెస్ లీగు ఐక్యత కుదరాలి." అనే నినాదాల్లో విశదమయింది.

దుర్భర పరిస్థితులు

కలకత్తాలో బియ్యం ఒక ఏడాదికింద మణుగు [illegible] రూపాయ లుండేది నెలరోజుల క్రిందట [illegible] 16 రూపాయలకు పెరిగింది ఇప్పుడు 28 రూపాయలు. ఈ దుర్భర పరిస్థితుల నెదుర్కొనటానికి బెంగాల్ ప్రభుత్వం ఏర్పరచిన కంట్రోలు డిపోలు [illegible] ఎక్కువలేవు. అయినా 20 పేటకన్నా ఎక్కువమందికి సప్లయి చేయలేవు కలకత్తా జనాభా [illegible] ఆ కంట్రోలు డిపోల దగ్గర తొక్కి [illegible] చనిపోవడంకూడా జరిగింది కార్మిక [illegible] మధ్య తరగతిలోని పేదవారికి ఒంటి పూట భోజనం మామూలయిపోయింది.

[illegible] పరిస్థితుల్ని భరించలేక ప్రజలు ప్రభుత్వా [illegible] మొరపెట్టుకుంటే, వాళ్ళిచ్చే జవాబు "పరి [illegible] బాగుపడతాయి — కాని, ఎప్పుడో మేము చెప్ప [illegible] సమాధానా లిలా వున్నప్పటికి. చేసే [illegible] కంట్రోలు డిపోల [illegible] సప్లయి తగ్గించారు. కార్మికుల అవసరాలకోసం బియ్యం కొంటున్న పారిశ్రామిక సంస్థలకు కూడా సప్లయి తగ్గించారు. ఇలా ఒక మిల్లు కార్మికులకోసం బియ్యం కొంటే ప్రభుత్వ ఏజంట్లు ఆ బియ్యం లాక్కు పోయారు కూడా.

ఇక భరించలేక

ఈ పరిస్థితుల నిక భరించలేక, శాసనసభ మంత్రులను కలిసి వివారణ పొందటానికి ఆ అయిదువేల మంది స్త్రీలు అకలియాత్ర బయలుదేరారు. కమ్యూనిస్టుపార్టీ కృషి ఫలితంగా ఏర్పడిన కలకత్తా మహిళా ఆత్మరక్షణ సంఘం. దాని శాఖయైన "ముస్లిం మహిళా ఆత్మరక్షణసంఘం" ఈ అకలి యాత్రను [illegible] ఉత్సాహకరంగా, నడిపాయి. వక్రమంగా సాగిన ఈయాత్రను విచ్ఛిన్నం చేయజూచి పంచమాంగ దళమూ, అవకాశం చిక్కితే ఈ అయిదువేలమందిమీద [illegible] పోలీసులూ, గుటకలు వేశారు. కాని, వాళ్ళకెక్కడా అవకాశం [illegible] ఎన్నో మైళ్ళ [illegible] [illegible] ఎందరో సొమ్మసిల్లిపోయారు అయినా యాత్రను మానలేదు. "ఈ ఎండలో మీరేమి నడుస్తా రని ముసలమ్మలతో అంటే — ఏమైనాసరే మీతో వస్తాం. పోలీసులు మమ్మల్ని కాల్చి చంపనీ, చంపనీ" అని జవాబు చెప్పారు. ఇక అలాంటి దీక్షకు ఎదురేది?

మంత్రుల వైఖరి

ఈ అయిదువేల మంది స్త్రీలు అసెంబ్లీ చేరగానే, [illegible] మంత్రుల దగ్గరకు [illegible] నంత సప్లయి ఏర్పాటుచేయండి; ఎక్కువ డిపోలు, ముఖ్యంగా పేటలలో, స్థాపించండి; బియ్యం ధర 13-4-0 తగ్గించండి; ఆత్మరక్షణ సంఘాన్ని గుర్తించి, డిపోలదగ్గర పరిస్థితులను, పోలీసులకు బదులు, ఈ సంఘ వాలంటీర్లను వప్పగించండి." ఇవి వీరు కోరిన కోరికలు. "నేనేమీ చేయలేను కాని, ఈ వేళనుంచీ నేనుకూడా రోజుకి ఒక్కపూటే భోజనంచేస్తాను." ఇవి బెంగాల్ ప్రధానమంత్రి యిచ్చినజవాబు "కేంద్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసే వరకు, మేము ఇతర రాష్ట్రాలనుంచి ఆహార పదార్థాలు తెప్పించలేము". ఇది ప్రజారక్షణ శాఖమంత్రి జవాబు ప్రజలకు చాలి నంత తిండి ఏర్పాటు చేయటం విషయంలో, ప్రజలచే ఎన్నుకోబడిన బెంగాల్ మంత్రుల స్థితి ఇది.

సివిల్ సప్లయి శాఖాధికారి చదివిన మంత్రాలు —

— గ్రామాల్లో రైతులే ధాన్యం దాచేస్తున్నారు

— ఇలా దాస్తున్న వారిని పట్టుకోవడం కష్టం. ఒకణ్ణి పట్టుకుంటే మరు క్షణంలో మిగతా వాళ్ళంతా ధాన్యం మాయంచేస్తారు

ఇంతకుమించి అధికారిగారు కరువునివారణసూత్రం మరేమీ చెప్పలేకపోయారు. తమపైనున్న బాధ్యతను తప్పించుకోవడమే ఈ మాటల్లో స్పష్టమౌతూంది

నిరాశ చెందలేదు

ఈ మాటలకు ఆ ఆకలియాత్రికులు నిరాశ చెందలేదు. కాంగ్రెసు, ముస్లింలీగ్, హిందూమహాసభ నాయకులపై ఒత్తిడి తెచ్చారు ఈ ప్రజాశక్తిని అందరూ గుర్తించక తప్పిందికాదు. ప్రభుత్వం ప్రజలకు సహాయం చేసేలా చేస్తామని శాసనసభ సభ్యులు వాగ్దానం చేయక తప్పిందికాదు. తక్షణ నివారణ ఏర్పాటుగా సభ్యులంతా కలిసి నూరు మణుగుల బియ్యం విరాళమిచ్చారు. "అంతా ఒకటై నిలిస్తే కోరినదంతా సాధిస్తాం అని మాకు తెలుసు మాకు ఆహారం లభించేవరకూ, ఇంతకన్నా ఎక్కువబలంతో, ఎన్నిసార్లయినా వస్తాం." అని ఆ అయిదువేల మంది స్త్రీలు ఎలుగెత్తి చాటారు. "శత్రువు నెదుర్కోవాలంటే మాకు తగిన ఆహారం వుండాలి. మా ప్రతినిధులయిన మీరందరూ ఐక్యమై దొంగవ్యాపారుల్ని, ప్రభుత్వపు అసమర్థతను, జపాను ఫాసిస్టుల్ని ఎదిరించాలని మేమంతా ఏకకంఠంతో కోరుతున్నాం. మీరూ, మేమూ ఏకమై మన శత్రువులను ఓడిద్దాం!" అని ఆ మహిళామణులు శాసనసభ సభ్యుల్ని, మంత్రుల్ని ఉద్బోధించారు.

తెలివితక్కువ నిషేధం

ఈ ఘటనను గురించి వార్తలేవీ పత్రికల్లో పడనీయకుండా నిషేధించింది ప్రభుత్వం. దీని ఫలితంగా పంచమాంగదళంవారు పల్లెటూళ్ళకు వెళ్ళి, ప్రభుత్వం బట్టలు, ధాన్యం, పూరకే ఇస్తున్నదని ప్రచారం చేయడానికి అవకాశం చిక్కింది విర్మాణయుక్తంగా జరిగిన ఆకలియాత్ర ఫలితంగా ప్రజల్లో కలిగిన చైతన్యాన్ని పాడుచేయడమే వీరి వుద్దేశం. వీరి మాటలు విని అమాయకప్రజలు తదోపతండాలుగా, కట్టు దిట్టం లేకుండా గవర్నరు బంగళాకు పోవడం మొదలుపెట్టారు. ఇక ఈ [illegible] పోలీసులకు సంపూర్ణులు తప్ప వనుకున్నారు, పంచమాంగదళం. కాని కమ్యూనిస్టులు దీనిని గ్రహించకపోలేదు.

పార్టీసభ్యులందరూ ఆ సమయంలో, కలకత్తాకు వచ్చే మార్గాలలోను, గవర్నరు బంగళాదగ్గర నిలచి, వచ్చే ప్రజలకు యదార్థపరిస్థితులను వివరించి, ఆహారంకోసం ఆందోళన కట్టుదిట్టంగా, నిర్మాణయుతంగా ఎలా జరపాలో బోధించి, ఇళ్ళకు పంపారు. ఈవిధంగా పంచమాంగదళం నెత్తిమీద మరోపెట్టు పెట్టారు. కార్మికవర్గ స్త్రీలేగాను, మధ్యతరగతి పేదకుటుంబాల [illegible] విర్మాణయుతంగా నడిచాలు

తిండిదొంగలమీద ప్రజాసంఘ విజయం

పాట్నా మార్కెట్టుకో గోధుమలు మందుకయినా కనబడడంలేదు బియ్యం మోతాదుగా, ఉన్న జనాభాలో పదోవంతుకి, తలా రోజు కొక రూపాయికి దొరుకు తున్నాయి. వందలకొద్దీ ప్రజలు, తెరటాల్లాగ డిపోలదగ్గరకు రావడం, ఉత్తచేతుల్తో తిరిగి వెళ్ళడం మామూలయింది. దోపిడీలు ఇంకెంతో దూరం లేవు. అలాంటి పరిస్థితులలో ఒకనాడు, అయిదువందలమంది ప్రజలు పాట్నా సబ్ కలెక్టరు చుట్టూ మూగి బియ్యం అడిగారు. "మీ మాట వినను-లూటీ చేశారంటే కాల్చి చంపేస్తాను," అని గర్జించాడాయన.

అంతా తెలిసింది

ఇది జరిగిన కొద్దిసేపటికే అతనికి పరిస్థితులన్నీ స్పష్టమయాయి. 50 వేల మణుగుల బియ్యం, 30 వేల మణుగుల గోధుమలు. కావలసిన పాట్నాకు 1800 మణుగుల బియ్యం మాత్రమే సప్లయి వుంది. దొంగ వ్యాపారులు మిగతాదంతా దాచేశారు; నిరంకుశ ప్రభుత్వ వర్గం చూస్తూ వూరుకొన్నారు పరిస్థితులు విషమించి పోయాయి సబ్ కలెక్టరుకి కాళ్ళు చల్లబడ్డాయి. 'ప్రజా ఆహార సంఘం'వారి సహకారం తీసుకోక తప్పింది కాదు. ఈ సంఘంలో ముస్లింలీగ్ నాయకులు కూడా వున్నారు.

ఆహారసంఘంవారు, ముస్లింలీగ్ ప్రతినిధులు, ఏక కంఠంతో సబ్ కలెక్టరు కిచ్చిన సలహా: ఇంకా ఎక్కువమంది చిల్లరవ్యాపారులకు బియ్యం సప్లయిచేయండి. ఆవ్యాపారుల పేరులు మేమిస్తాం. వీళ్ళకొక్కొక్కరికి ఎంత బియ్యం సప్లయి చేసింది ఆహారసంఘానికి తెలియజేస్తే, అదంతా ప్రజలకు సప్లయి అయేలా మేము చూస్తాం. ఇంకా ఎక్కువమంది టోకు వ్యాపారస్థులకు బియ్యం దిగుమతి చేయించడానికి లైసెన్సు లివ్వండి.

ఈ సలహాను అధికారి అంగీకరించాడు. ప్రజా ఆహార సంఘానికి తొలి విజయం.

దొంగవ్యాపారుల కుట్ర

కాని, అదే సమయాన సబ్ కలెక్టరు దొంగవ్యాపారులకు లొంగిపోయాడు ఆహార సంఘ సలహాను అంగీకరిస్తూ, బియ్యం ధర రూపాయికి [illegible] సేర్లనుంచి, నాలుగు సేర్లకు పెంచేశాడు. [illegible] దీనికితోడు అన్ని డిపోలదగ్గర ప్రజల్ని [illegible] సర్దడానికి; లంచాలు, పోలీసుదౌర్జన్యాలు [illegible] చేయడానికి, వాలంటీర్లు చాలరు. పరిస్థితులు మళ్ళా తీవ్రం కాజొచ్చాయి

ఆహార సంఘంవారు టోకు వ్యాపారుల్ని పిలిచి, కంట్రోలు ధరలకు ప్రజలందరికి అమ్మ [illegible] ఎక్కువ బియ్యం తెప్పిస్తారా అని అడిగారు [illegible] హృదయాల కిది అంగీకారం కాలేదు. పైగా [illegible] రద్దుచేయించండని ఆహారసంఘానికి [illegible] ఆహారసంఘం ఇందుకెందుకు అంగీకరి[illegible]

ప్రజల నింకా పీడించడానికి, [illegible] కూడా దాచేసి, ధర రూపాయికి 2½ సేర్లకు [illegible] అధికార వర్గం తన అసమర్థతను వెల్లడిచేసింది. [illegible] కులు దాచిన సరుకును ఆహారసంఘం బయట[illegible] దానిని వెంటనే స్వాధీనపరచుకొని ప్రజల[illegible] వికయినా వీళ్ళకు దమ్ము లేకపోయింది.

సర్వతోముఖ అసంతృప్తి

సాయుధ పోలీసులు తిండి లేకపోవడంచేత [illegible] దాల క్రింద పెట్టారనీ, ప్రభుత్వ గుమాస్తాలు బియ్యం కోరుతూ పెద్ద మహజరు పంపారనీ, వార్తలు బయలు దేరాయి.

ఇలాంటి పరిస్థితులలో ఆహారసంఘం [illegible] లేకుండా పనిచేసింది. 25 మంది ఎక్కువ వాలంటీర్లను చేర్చుకొని, సగం డిపోలలో ప్రజలను సర్దగలిగింది. వీధిమూల మీటింగులు పెట్టి ప్రజలు [illegible] పడకుండా ఉద్బోధించింది. దాచిపెట్టిన సరుకులను నిర్బంధంగా బయటపెట్టి, వెంటనే వాటిని ప్రజలకు సప్లయి చేయమని అధికారులను ఒత్తిడి చేసింది.

ఫలితం

చివరకు జిల్లామేజిస్ట్రేటు వచ్చి సంఘాన్ని గుర్తించాడు. అడ్వైజరీ కమిటీలో దాని ప్రతినిధులకు స్థానమిచ్చారు. బయటపెట్టిన సరుకులను గురించి వెంటనే తగిన ఏర్పాట్లు చేయడానికి ఒక అధికారిని నియమించాడు. ఇదంతా 10 రోజులలో జరిగింది.

కిరసనాయిలు కరువు

★

హౌరాజిల్లాలో, బాలి అనే చోట దొంగ వ్యాపారుల పుణ్యమా అంటూ కిరసనాయిలు కరువుఏర్పడింది. ముగ్గురు ఏజంట్లు 200 పీపాలు సప్లయి చేస్తున్నా లాభం లేకపోయింది.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఏర్పడిన ప్రజాసంఘం కార్యభారం వహించింది. ఏజంట్లను కలుసుకొని, కంట్రోలు ధరకు కిరసనాయిలును ప్రజాసంఘానికి అమ్మడం, ప్రజలకూ ఏజంట్లకూ లాభదాయకమనినచ్చ చెప్పారు. ఈ విధంగా ఏజంట్లు ప్రజలకు తోడ్పడితే, పరంకుశాధికారుల ఒత్తిడి ఎదుర్కోడంలో ప్రజలు తమకు తోడ్పడతారని చెప్పారు. ఏజంట్లు ప్రజాసంఘ సలహాను స్వీకరించారు ప్రజాసంఘానికి రెట్టింపు కిరసనాయిలు సప్లయి చేశారు మరొక డిపోకూడా పెట్టారు. ప్రజాసంఘం 2500 రేషన్ కార్డులను ప్రజలకు పంచి, నిర్ణీతస్థలంలో నిర్ణీత సమయానికి సక్రమంగా పమురు సప్లయి చేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీతో రాజకీయంగా ఏకీభవించకపోయినా, ఈకృషికి పూర్తిగా ఏకీభవించి, చాలమంది కాంగ్రెసువాదులు ఇతర దేశభక్తులు, తోడ్పడుతున్నారు కిరసనాయిలు కరువు పోయింది. ఈ దేశవింగు పద్ధతితో బొగ్గు సమస్యను కూడా పరిష్కరించారు.

ఈ విజయంతో సంఘంవారు ఇంటికొక సభ్యుడు, ఒక వాలంటీరు, ఒక అణా, చొప్పున వసూలు చేయడానికి ఉద్యమం ప్రారంభించారు.

బరోడాలో

★

బరోడాలో ఆహారపదార్థాలు మొదలైన అవసర వస్తువుల దిగుమతి వ్యాపారాన్ని సంస్థాన ప్రభుత్వం ఒక సంస్థకు గుత్తకిచ్చివేసింది. ఆహార సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వానికి మరొకమార్గం దొరకలేదు. అక్కడనుంచి సంస్థానప్రజలు ఆ సంస్థ దయా దాక్షిణ్యాలకు బలికావడం ప్రారంభం. మిల్లు యజమానులు, వర్తకులు, మునిసిపల్ అధికారులు, కూడా బయటనుంచి సరుకులు తెప్పించుకుందామంటే వీలులేకపోయింది వెంటనే సంస్థాన కమ్యూనిస్టు పార్టీ చొరవ తీసుకొంది. దాని కృషి ఫలితంగా సంస్థానంలో మునిసిపల్ సభ్యులు, జిల్లా లోకల్ బోర్డు సభ్యులు, మిల్లు యజమానుల సంఘం, మిల్లు పనివారలసంఘం, రాజభక్తిపరులు, ప్రజామండలిసభ్యులు హిందూ మహాసభ సభ్యులు అంజుమాన్-ఇ-ఇస్లాం సంఘసభ్యులు, విద్యార్థులు, వకీళ్ళు అందరూ ఏకమై దిగుమతులమీద నిషేధం తొలగించి, పరసమైన ధరలకు న్యాయమైన వ్యాపారానికి అవకాశం ఇవ్వాలని; మాటకి 1! లేక 3 కన్నా ఎక్కువ లాభాలుండకూడదనీ; ఆహారసమస్య పరిష్కారం విషయంలో ముందుగా ప్రజలతో ఆలోచించాలని కోరారు. బరోడా చరిత్రలో ఇదివరకెరుగని ఈ ఐక్యసంఘటన [illegible] జయిస్తుంది.

కృష్ణాజిల్లా రైతుసంఘం కార్యవర్గ సమావేశం

మార్చి 24 వ తారీఖున, ముక్తానులనాగభూషణం గారి అధ్యక్షతను, కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం [illegible] జరిగింది.

రాష్ట్ర రైతు సంఘ ఖర్చులకుగాను, కృష్ణాజిల్లా [illegible] రూపాయలు ఇచ్చుటకు యీ సమావేశం [illegible].

[illegible] వ్యాపించిన దుర్భర క్షామ పరిస్థితు [illegible] రాష్ట్ర రైతు సంఘం ఏర్పరచిన నిధికి ధనధాన్యాలూ, బట్టలూ, మందులూ, మొదలగు విరాళాలిచ్చి తోడ్పడాల్సినదిగా, జిల్లావాసుల్ని హెచ్చరించారు. [illegible] పనిచేయు [illegible] రాష్ట్ర రైతు సంఘానికి 5 వందల రూపా [illegible] ఇవ్వటానికి అంగీకరించారు.

[illegible] పంచదార ఫ్యాక్టరీ పాలకవర్గంవారు, తలవనితలంపుగా ఫ్యాక్టరీని కె. సి. పి. లిమిటెడ్ అనే పేరుగల జాయింటు స్టాక్ కంపెనీకి అమ్మి వందుకు యీ సమావేశంవారు పాలకవర్గంవారి చర్యను [illegible]. [illegible] పూర్తిచేసుకో [illegible], మద్రాసు ప్రభుత్వం పుగాకు పండించు రైతులపై విరుచుకుపడ్డందుకు అసమ్మతి తెలియ [illegible] నిరుపకాళ్ళని [illegible]

రైతులయొక్క ఆర్థిక సహాయం కోసం ఏర్పడ్డ [illegible] సంఘాలను, పార్టీ కక్షలతో స్వలా [illegible] ఉపయోగించుకొంటున్నవారి చర్యల [illegible] ప్రజోపయోగకరమగు సంస్థలుగా చేయుటకు ప్రయత్నించాలని జిల్లారైతులను హెచ్చరించారు.

ఈ విషయంలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీ కొనసాగిస్తున్న కృషికి తమ సంతోషం తెలియ చేస్తూ, రైతులూ, రైతు సేవకులూ ఈకృషికి తోడ్ప డాల్సినదిగా యీ సమావేశంలో కోరారు.

[illegible] జిల్లా రైతుసంఘం

[illegible] 18 వ తారీఖున, చిత్తూరు జిల్లా కిసాన్ కార్యవర్గ సమావేశం తిరుపతిలో జరిగింది. రాష్ట్ర [illegible] క్షామ నివారణ నిధికి, రైతు సంఘ నిధికి, విరాళాలు వసూలు చేయటానికి తీర్మానించింది. ఆహార సమస్య, అధికోత్పత్తి విషయాల్లో తీవ్ర కృషి కొనసాగించుటకు కార్యక్రమం నిశ్చయించారు.

తాలూకా రైతు సంఘాల ఎన్నికలు

గుడివాడ తాలూకా రైతు సంఘం

అధ్యక్షులు — వంగపాటి రంగారెడ్డిగారు
కార్యదర్శి — కొత్తూరు సుబ్బారావుగారు
స॥ కార్యదర్శి-మద్దుకూరి సత్యనారాయణగారు

కైకలూరు తాలూకా రైతు సంఘం

అధ్యక్షుడు — పోలవరపు జగన్నాధరావుగారు
కార్యదర్శి — సూరపనేని వెంకటరత్నంగారు
ఆర్గనైజరు — కోనేరు శ్రీకృష్ణగారు

బందరు తాలూకా రైతు సంఘం

అధ్యక్షుడు — పడమట కోటేశ్వరరావుగారు
కార్యదర్శి — నిట్టా సుబ్బారావుగారు

నందిగామ తాలూకా రైతు సంఘం

అధ్యక్షుడు — పారుపల్లి సుబ్బారావుగారు
కార్యదర్శి — వాసిరెడ్డి రామారావుగారు
స॥ కార్యదర్శి-గుణ్ణం రామిరెడ్డిగారు

సూర్యాపేట తాలూకా రైతు సంఘం

అధ్యక్షుడు — పుచ్చలపల్లి కోదండరామిరెడ్డిగారు
కార్యదర్శి — కోపూరు కాళప్పగారు

గుంటూరు తాలూకా రైతు సంఘం

అధ్యక్షుడు — నెలకుదుటి నాగేశ్వరరావుగారు
ఉపాధ్యక్షుడు—యర్రంనేని సీతారామయ్యగారు
కార్యదర్శి — పంగులూరి కోటేశ్వరరావుగారు
స॥ కార్యదర్శి-తూకట్ల సీతారామయ్యగారు

పశు ప్రదర్శనము, తెనాలి.

తెనాలిలో యీ నెల 13 వ తారీఖునుంచి 16 వ తారీఖువరకు, దేశోద్ధారక నాగేశ్వర పశు ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతోంది. రైతు లందరు పోటీల్లో పాల్గొని పశు ప్రదర్శనాన్ని ప్రోత్సహించాలంటూ ఆహ్వాన సంఘంవారు వ్రాస్తున్నారు.

పెద్దకవుకుంట్ల కరువునివారణ పనులు

బళ్లారి జిల్లా రాకట్ల కరువు కమిటీ తరపున

డి. నారాయణస్వామి, ఆర్. హనుమంతరావుగార్లు ఈదిగువ ప్రకటన పంపించారు

రెండు నెలలనుండి యిక్కడ దాదాపు 7000 కూలీలకుపైగా రోడ్డుపని చేయుచున్నారు. సుమారు 12 మైళ్ళనుండి కూలీలు వచ్చుచున్నారు. వారం వారం కూలీల సంఖ్య హెచ్చుచున్నదిగాని, తగ్గడం లేదు. నిరుడు, ఈయేడు, వర్షాభావమువలన, ప్రజలు పనులులేక, తిండికి అల్లాడుచున్నారు. ఎర్రటిఎండలో, క్రింటా పైనా, కాలుతూవుంటే, పిల్లలు, ముసలి వారు కూడ గంటలతరబడి పనిచేయుచున్నారు. తిండి కరువుతోపాటు నీళ్ళ వసతులుకూడ చాల తక్కువగా వున్నాయి.

వైద్య సహాయము:—

అస్పత్రి లేదు - దాక్టరు, మంత్రసాని లేరు. రోజు రోజుకు కూలీలసంఖ్య యెక్కువవుచున్నప్పటికీ, వైద్య సహాయములేకుండా యుండడము చాల శోచనీయము. ఒకొక్క గ్యాంగులో 5 మొదలు 10 మందివరకు జబ్బులుపడి, పని చేయలేక యిండ్లలో ఉపవాస ముంటున్నారు.

గర్భిణీ స్త్రీలు:—

కాన్పులకు ముందు మూడు వారాలు పనిచేయించకుండ కూలి యివ్వాలని కరువు చట్టం చెప్పుచున్నది. కాని కార్యాచరణలో దానికి విరుద్ధంగ జరుగుచున్నది. కాన్పులైన తరువాత కూలి యిచ్చుచున్నారు. చీరెలు అసలు యివ్వడమేలేదు.

తడకలు:—

చంటిబిడ్డలు వుండడానికి, సగముమందికి పైగా తడకలే లేవు. చెట్లక్రింద వుందామంటే, వర్షాలులేక చెట్లకు ఆకులులేవు. కొమ్మలు రెమ్మలు మాత్రమే వున్నాయి. ఇక నీడ ఎక్కడనుండి వచ్చును? మరి రాళ్ళు కొట్టేవారు గంటలకొలది ఎండలో కూర్చొని పనిచేయు చున్నారు.

వంటశాల:—

చిన్న పిల్లలకు ఇక్కడ అన్నం పెట్టుచున్నారు. కాని, క్యాంపులో వుండే పిల్లలకంతా వంటశాల [illegible] కూలంగా లేదు. పిల్లలు తమ తల్లి తండ్రులు [illegible] యుండుట, అన్నముపెట్టే సమయానికి పిల్లలు [illegible] లంటే చాల దూరముంటుంది. తల్లిదండ్రులు [illegible] కాని పోవాలంటే, కూలిపని పోతుంది. [illegible] పిల్లలు ఆకలిచేత దొక్కలు ఎండుకొనిపోయి, [illegible] లను కరచుకొని తిరుగుతుంటారు. తల్లిదండ్రులు కొచ్చే కూలి డబ్బులలో తమకే తగిన తిండి [illegible] కదు. దూరంనుండి ఒక డాక్టరు వారమునకు [illegible] సార్లు వచ్చి పిల్లలను చూచి పోవుచున్నారు. [illegible] కాలకో పిల్లలకు సరియైన తిండిలేదు. 'మేస్త్రీలు' [illegible] నైనవారుకారు కాబట్టి పిల్లలకు సరిగా తిండి అందించడం వీలుగా లేదంటున్నారు.

కరువు పనులు పెట్టిరే కాని ప్రజలు తగినంత సహాయం పొందడంలేదు. రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగుచుండడం చూస్తే, ఈ ప్రాంతాలలో కాటకం ఎంత తీవ్రంగా యున్నదో తెలియుచున్నది. ప్రభుత్వమువారు వెంటనే యీ దిగువ కోర్కెలను నెరవేర్చవలయునని కోరుచున్నాము.

(1) వర్క్ యేజెంట్లను యెక్కువచేయాలి.

(2) ఒక ఆస్పత్రిని పెట్టి ఒక డాక్టరును, ఒక మంత్రసానిని ఏర్పాటు చేయిందాలి.

(3) గర్భిణీ స్త్రీలకు కాన్పులకు మూడు వారాలు ముందునుండి పని చేయించకుండ కూలియివ్వాలి.

(4) చంటి బిడ్డలకొరకు తడకలు యెక్కువగా కట్టవలెను. రాళ్ళు కొట్టేవారికి నీడవసతులు చేయాలి.

(5) చిన్న పిల్లలకు అన్ని వసతులను పిల్లల తల్లి దండ్రులకు దగ్గరగా, అనుకూలంగా వుండునట్లు చేయాలి.

(6) కూలిడబ్బులను ఎట్టి పరిస్థితులలోను తగ్గించకూడదు. చిల్లర కరువును వెంటనే తీర్పవలయును.

(7) చుట్టుప్రక్కల గ్రామాల్లో వుండు కల్లు, సారా దుకాణాలను వెంటనే ఎత్తివేయాలి.

కృష్ణాజిల్లా మహిళాసంఘంవారి కార్య నివేదిక

జిల్లామహాసభ నాదెళ్ళవారిపాలెంలో ఏప్రియల్ 25, 26 తేదీలలో జరుగుతుంది

క్రిందటి మహాసభ జరిగినప్పటినుండి కృష్ణా [illegible] సంఘం కొనసాగించిన కార్యక్రమాన్ని [illegible] అధ్యక్షురాలు, కార్యదర్శులు, మాదికొండ సూర్యావతి, కాట్రగడ్డ హనుమాయమ్మగార్లు ఈక్రింది [illegible] చేస్తున్నారు:

[illegible] మహాసభ జరుగుటకు పూర్వం 1600 [illegible] సభ్యత్వంతో 32 ప్రాథమిక సంఘాలున్నాయి. [illegible] సంఘాలు పూర్తి కార్యక్రమాన్ని అమలు [illegible]. [illegible] 35 వందల సభ్యత్వంతో, 80 [illegible] సంఘాలేర్పడ్డాయి.

[illegible] 25 మంది, జూన్ 14 వ తేదీవరకు, మహిళా సమస్యల విషయంలోనూ, పని చేసే విధానం లోనూ, వర్కర్లకు శిక్షణ యివ్వటానికి 30 రోజుల [illegible] శిక్షణాశిబిరం ఏర్పాటు చేయబడింది.

[illegible] మంది యువతులు ఈశిబిరంలో పాల్గొన్నారు. [illegible] పొందినప్పటినుండి వీరిలో చాలమంది మహిళా [illegible] కృషి చేస్తున్నారు. 49 జనవరి, [illegible] నెలల్లో, మరి 20మంది మహిళా వర్కర్లకు [illegible]. వీరిలో 10 మంది తమ పూర్తి [illegible] మహిళాసంఘంలో పనిచేయుటకే వినియోగి [illegible].

అధ్యయన తరగతులు

[illegible] సంవత్సరం 11 ప్రాథమిక సంఘాల తరపున, [illegible] అధ్యయన తరగతులు నడుపబడ్డాయి. పత్రి [illegible] చదివి వినిపించుట, మూఢ విశ్వాసాలు, దురాచారాలు, వాటివల్ల కలిగే నష్టాలనుగూర్చి ప్రచారమూ జరుపబడింది.

బి. యన్. రావు కమిటీ బిల్లు

హిందూ న్యాయశాస్త్రాన్ని సవరిస్తూ బి. యన్. రావు కమిటీ ప్రవేశపెట్టిన బిల్లుపై కొన్ని సూచనలు చేస్తూ, 60 గ్రామాలనుండి 2000 సంతకాలతో కూడిన మహజర్లు కేంద్ర శాసనసభాధ్యక్షునికి పంపబడ్డాయి ఈ విషయంలో గ్రామ గ్రామాన స్త్రీలను సమావేశపర్చి, హిందూ న్యాయశాస్త్రాన్నిగూర్చి, అందు స్త్రీలకు కల్గిన అన్యాయాన్నిగూర్చి, రావుకమిటీ బిల్లునుగూర్చి స్త్రీల కర్తవ్యాన్నిగూర్చి ప్రబోధం చేయబడింది.

స్థానిక సమస్యలు

గ్రామాలలో మరుగుదొడ్ల సౌకర్యంలేక, స్త్రీలు పడుతున్న యిబ్బందులను పోగొట్టుటకై కృషిచేయబడింది. ఈ విషయంలో కాటూరు, పెదపోగిరాల, ఇందుపల్లి, మొదలైన గ్రామాలలో చక్కటి కృషి సాగించబడుతోంది. స్థానిక ప్రజాసంఘాల సాయంతోనూ, పంచాయితీబోర్డుల ద్వారానూ, మహిళావర్కర్లు పనిచేస్తున్నారు. కిరసనాయిల్ విషయంలో ఇందుపల్లి మహిళాసంఘం అవశ్యకృషి కొనసాగిస్తూంది.

యుద్ధపరిస్థితుల మూలంగానూ, జాతీయ ప్రతిష్ఠంభన వల్లా, భారత ప్రజలను భీషణరూపంలో ఎదుర్కొంటున్న ఆహారసమస్య మహిళాలోకాన్ని కూడ కలవర పర్చింది. ఈ విషయంలో బెజవాడ సిటీ మహిళా సంఘం చక్కటి కృషి కొనసాగిస్తోంది. చౌకడిపోల దగ్గరకు వచ్చిన స్త్రీల సందడిని వరుసలుగా నిలబెట్టి అందరికీ సకాలంలో వస్తువులందువట్లు చేస్తున్నారు. మంచినీటి సౌకర్యం కలుగ చేస్తున్నారు

రాజకీయ సమస్యలు

డిటెన్యూలను, రాజకీయఖైదీలను విడుదల చేయాలనీ, గోపాలన నియామ పురికిఅ రద్దుచేయాలనీ, కయ్యూరు శిక్షితులను విడుదల చేయాలనీ, ఆందోళన చేయబడింది జాతీయైక్యతా ప్రచారంలోనూ, స్వతంత్ర దినోత్సవంలోనూ, 10 మహిళాదళాలు పాల్గొన్నాయి. ఒక్క బెజవాడ పట్టణంలోనే 4 దళాలు పనిచేశాయి.

ముందు కార్యక్రమం

ఇంటి వ్యవహారాల్లో బాధ్యత వహిస్తున్నది స్త్రీలవటం వల్ల, ఆహారసమస్య ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన సమస్య. ఈ ఆహార సమస్యను వెనువెంటనే పరిష్కరించకపోతే, గ్రామజీవితంలోనూ ప్రజాజీవితంలోనూ, అరాజకాలకు ప్రప్రథమంగా గురిఅయ్యేది స్త్రీలే. అందువల్ల మనం యీ విషయంలో తీవ్రంగా కృషిచెయ్యాలి.

ఈ ప్రధాన సమస్యేగాక నిత్యమూ స్త్రీలను బాధించుచున్న సమస్యలనేక మున్నాయి. పల్లెటూళ్ళ ప్రాంతాల్లో నివసిస్తున్న స్త్రీలు మరుగుదొడ్ల సౌకర్యం లేక అనేక యిబ్బందులు పడుతున్నారు. ప్రసూతి వైద్యశాలలు లేనందువల్ల ఎంతోమంది గర్భిణీస్త్రీలు అకాలమృత్యువు వాతబడుతున్నారు. బాలికలకు చదువుకొనేందుకు విరివిగా పాఠశాలలులేవు కొద్దో గొప్పో చదువుకున్నా, ఆ చదువును అభివృద్ధి నొందించుకొనుటకు గ్రంధాలయాలు అందుబాటులోలేవు. ఆర్థిక విషయాలలో చెప్పనవసరమేలేదు

ఈ సౌకర్యాల నన్నిటినీ సాధించటానికి మనం తీవ్ర కృషి కొనసాగించాలి. ఇంతవరకు ఆందోళనా రూపంలోనే వుండిపోయిన మన ఉద్యమాన్ని సువ్యవస్థితమైన నిర్మాణశక్తిగా తయారుచేయాలి. గ్రామ గ్రామానా మహిళాసంఘాలు స్థాపించాలి. ప్రతి స్త్రీ సభ్యురాలుగా చేరునట్లు చూడాలి. ఇందు కవసరమైన కార్యక్రమం ఏర్పాటు చేయుటకు యీ నెల 25, 26 వ తేదీలలో, దివితాలూకా నాదెళ్లవారిపాలెంలో 5వ జిల్లా మహిళా మహాసభ ఏర్పాటు చేయబడుతోంది.

కాబట్టి, సోదరీమణులు మహాసభకు విరివిగా వచ్చి మహిళా ఉద్యమాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము.

ఆహారపదార్థాలకై
నిజాం రైల్వేకార్మికులఅగచాట్లు

ఆహారపదార్థాలకొరతచే నైజాం రైల్వేకార్మికులు అనేక అగచాట్లు పడుతున్నారు. నైజాం రైల్వేలో మొత్తం 16 వేలమంది కార్మికులున్నారు. సికింద్రాబాద్, లాల్‌గుడా, కేంద్రాలలోనే సుమారు 8 వేలమంది పనిచేస్తున్నారు. దేశరక్షణకు అత్యంతావసరమైన రైల్వే రాకపోకలకోసం, యింతమంది కార్మికులు రాత్రింబవళ్ళు కృషిచేస్తున్నా. వీరి నెదుర్కొంటున్న ఆహారపదార్థాల సమస్యను పరిష్కరించడంలో నిజాం ప్రభుత్వం ఏమాత్రమూ శ్రద్ధతీసుకోవడంలేదు. లాల్‌గుడా కార్మికులు 45 రోజులపాటు సమ్మె చేస్తేనేకాని నిజాం ప్రభుత్వానికి వెల్లడి తగలలేదు. ఈ సమ్మె ఫలితంగా లాల్‌గుడా, చిలకలగుడా, కాచిగుడా, అను మూడు ప్రదేశాల్లో మాత్రం, కార్మికుల మొక్క తెల్లా ర్పటానికి, మూడు చౌకడిపోలు తెరిచారు.

ఈ కేంద్రాలలో నివసిస్తున్న 8 వేలమంది కార్మికులకు మూడే మూడు చౌకడిపోలవటం వల్ల. ఫలితం శూన్యంగా వుంది. కొంతమంది కార్మికులకు యీ చౌకడిపోలు చాలా దూరమయ్యాయి. పగటిపూట పనుల్లోకి పోయి, రాత్రుళ్ళు మైళ్ళతరబడి దూరంలో వున్న డిపోలకు రావటం కార్మికులకు మహాకష్టంగా వుంటోంది. పొట్టనిండా తిండిలేక, ముక్కుతూ మూలుగుతూ యింతదూరం వచ్చినా, జనసమ్మర్దంవల్ల షాపుల వద్ద మండల తరబడి పడిగాపులు పడివుండాల్సి వస్తోంది. కొంతమంది సరుకు దొరక్క, ఏడుపు ముఖాలతో యిళ్ళకు మళ్ళాల్సి వస్తోంది.

కార్మికులకు రేషన్‌కార్డులిచ్చినా, ఆచరణలో అసలు అవి అమలు జరగటమేలేదు. బియ్యం 60 శేర్లు, జవారి 60 శేర్లు, పప్పు 10, ఉప్పు 4, మిరపకాయ 4, చింతపండు 4, బెల్లం 3, మంచినూనె 5 శేర్ల చొప్పున రేషన్‌కార్డు ప్రకారం సరుకు సప్లయి చేయవలసి యున్నప్పటికీ, ఏరోజునా, ఎవరికి యింత సరుకు సప్లయిచేసిన పాపాన పోలేదు.

ఈరకంగా తక్కువ సరుకే కాకుండా, చచ్చురకం సరుకు సప్లయిచేస్తున్నారు. ఇందువల్ల కంట్రోలు ధరలకే యిస్తున్నప్పటికీ, కార్మికులకు ఏమాత్రమూ ప్రయోజనం కలగటంలేదు. ఈ డిపోలలో కూడా గోధుమలు, పంచదార, కిరసనాయిల్, అగ్గిపెట్టెలు, అసలే అమ్మటం లేదు

కామ్రేడ్
పోలేపెద్ది నరసింహమూర్తి

కార్మికులలో చాల మంది గోధుమఅన్నం తినేవారవటంవల్ల, అనేక యిక్కట్లు పడుతున్నారు. ఇంతేగాక యీ షాపుల్లో మరో గమ్మత్తు కూడా జరుగుతోంది. కార్మికులు కొనుక్కోదలచిన వస్తువుల్లో, ఏ ఒక్క వస్తువు లేకపోయినా, ఆ వస్తువు వచ్చేవరకూ ఆగమనిచెప్పి, మిగతా వస్తువుల్ని కూడా యివ్వటం మానేస్తున్నారు. ఆ వస్తువు వచ్చిందో లేదో తెలిసికొంటూ, డొక్కలు మాడ్చుకొని, కాలే కడుపులతో, షాపులచుట్టూ తిరగాల్సి వస్తోంది, యీ నిర్భాగ్య కార్మికులు.

ఈ రకంగా నిజాం రైల్వేకార్మికులు, చౌకడిపోలు వుండి కూడా నిష్ప్రయోజన మగుటవల్ల, పడరాని పాట్లు పడుతున్నారు. లైనుమీద చిన్నచిన్న స్టేషన్లలో పనిచేసే పనివాళ్ళ పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. అందువల్ల నిజాం ప్రభుత్వం వెంటనే యీ క్రింది కోర్కెలు నెరవేర్చాలి.

(1) రైల్వేపనివారల ఫెడరేషన్ కోరినవిధంగా, నూరుమంది గాని, అంతకు ఎక్కువగాగాని, పనివారలు పనిచేస్తున్న ప్రదేశాలలోనూ, లైనుమీద చిన్నచిన్న స్టేషన్లలో పనిచేసే పనివారలకు ఒక గంట ప్రయాణంపట్టే ప్రదేశాలలోనూ, చౌకడిపోలను ఏర్పర్చాలి. ఆహారపదార్థాలను తెచ్చుకోటానికి గాను వారికి ప్రయాణపు ప్యాసులు యివ్వాలి.

(2) సికింద్రాబాద్ కార్మికులకు యిస్తున్న మూడు షాపులు కాకుండా లాల్‌గుడాలో ఇంకొకటి, బోయిగుడా, కింగ్సువే, బోలారం, ప్రాంతాల్లో మరి కొన్ని షాపులు తెరవాలి

(3) చౌకడిపోలలో జీవిత నిర్వహణ కవసరమైన అన్నివస్తువులను అమ్మించాలి. సరుకుమంచి నాణ్యమైనదై యుండాలి.

(4) ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 8 గంటల వరకు, షాపులను తెరచి వుంచాలి.

(5) పరిమిత సంఖ్యకే అమ్ముపద్ధతి వుండకూడదు.

(6) ఏవస్తువు లేకపోయినా అవసరమైన మిగతా వస్తువుల్ని సప్లయిచేయాలి.

(7) రేషన్‌కార్డులో వున్నప్రకారం బియ్యం 60 శేర్లు, జవారి 60 శేర్లూ సప్లయి చేయాలి.

ఈ కోర్కెలు నెరవేరటం కోసం యూనియన్ తీవ్రంగా కృషిచేయాలి జాయింటు మహజర్లు, సమిష్టి రాయబారాలు, బహిరంగ సభలు, ప్రదర్శనాల ద్వారా ప్రతిరోజు బ్రహ్మాండమైన ఆందోళన కొనసాగించాలి. కార్మికుల యొక్క ఐక్యతా బలాన్ని సమీకరించాలి. ప్రతి కార్మికుని ఎదుర్కొంటున్న యీ ఆహార సమస్యపై కార్మికులనందరినీ సమీకరించగలిగినచో, ఆహారసమస్యను సంతృప్తి కరంగా పరిష్కరింపచేయవచ్చు. నిజాం రైల్వే ఎంతవరకు వ్యాపించివున్నదో, అంత విస్తీర్ణమూ యూనియన్ వ్యాపించేటట్టు కృషిచేయాలి. రైల్వేనంతటిని చిన్న చిన్న ప్రాంతాలుగా విభజించి, ఆయా ప్రాంతాలలో యూనియన్ శాఖల నేర్పరచి, అర్హులైన వారిని నియమించి, పనిచేసినచో యీ ఆందోళనలోకి రైల్వేకార్మికుల నందరినీ సమీకరించవచ్చు.

ఆహారసమస్య చిన్న జీతాలవారికి, పెద్దజీతాలవారికీ కూడ సంబంధించిన సమస్య కాబట్టి, వీరందరి ప్రతినిధులతో కూడిన ఆహారకమిటీని ఏర్పాటు చేయాలి. షాపులముందు గడబిడ జరగకుండా, జనసమూహాన్ని సర్ది, సరుకు అందరికి దొరికేటట్టుచూడాలి. యిందుకు గాను వలంటీరు దళాలను ఏర్పాటుచేయాలి

ఈ విధంగా రైల్వే కార్మికుల యూనియన్ కృషి చేసినచో కార్మికుల కడగండ్లు గట్టెక్కటానికి అవకాశ ముంటుంది.

ప్రజాశక్తి చందావివరాలు

ఏప్రిల్ 1 వ తారీఖునుంచి

సంవత్సరానికి	రు	5 0 0
అర్ధసంవత్సరానికి	రు	2 8 0
మూడుమాసాలకు	రు	1 4 0
విడిపత్రిక		0 2 0

— మేనేజరు

తమహక్కుల్ని సాధించడానికి
రైల్వేకార్మికులు ఏకమయారు

అఖిలభారత రైల్వేపనివారల ప్రత్యేక సమావేశం మార్చి 26, 28, తేదీలలో జమ్నాదాసు మెహతా అధ్యక్షతక్రింద ఢిల్లీలో, జరిగింది. హిందూదేశంలో వున్న 18 రైల్వే యూనియన్లనుంచి 140 ప్రతినిధులు హాజరయినారు. మన రాష్ట్రంనుంచికూడా యం.యస్.యం; యస్.ఐ ఆర్; యన్.యస్.ఆర్. రైల్వేలనుండి ప్రతినిధులు వెళ్ళారు. రైల్వేబోర్డు అవలంబిస్తూ వున్న పంథాను ఖండిస్తూ, హిందూదేశం మొత్తంమీద 7 లక్షల రైల్వేకార్మికులు 30 రూ. యుద్ధ అలవెన్సుకు ఆందోళన సాగిస్తారు. కొన్ని రైల్వేలలో సమ్మెలుకూడా వచ్చినవి. రైల్వేకార్మికులలోని అసంతృప్తి రోజురోజుకు పెరిగిపోతూవుంది. కార్మికులు సమ్మెలు చేయవలసిన పరిస్థితులకు తీసుకొని రాబడ్డారు. రైల్వేబోర్డు యుద్ధఅలవెన్సు కొంత హెచ్చు చేస్తూ, మార్చి 18 తేదీన ఒక ప్రకటన చేశారు. దాని యడల అసమ్మతి తెలియచేస్తూ, హిందూదేశంలోని రైల్వేకార్మికులు ఏక కంఠంతో తమ తమ కోర్కెను బలపరుస్తూ, అఖిలభారత రైల్వేపనివారల సమ్మేళనం సమావేశ పరచాలని నాయకత్వంమీద వత్తిడి తెచ్చారు. కార్మికుల వత్తిడికి మితవాద నాయకత్వం లొంగక తప్పిందికాదు. రైల్వేబోర్డు ప్రకటించిన నూతన యుద్ధ అలవెన్సు రేట్లను పరిశీలించి, న్యాయమయిన కోర్కెలను సాధించుటకు తగిన కార్యక్రమం ఇచ్చుటకు, అఖిల భారత రైల్వేపనివారల సమ్మేళనం కూడింది.

మితవాద నాయకత్వపు ధోరణి

ప్రతి రైల్వే యూనియన్‌నుంచి వచ్చిన ప్రతినిధులు, తమ రాష్ట్రాలలో వున్న విషమ పరిస్థితులు తెలియచేస్తూ, రైల్వే బోర్డు ఇచ్చిన యుద్ధ అలవెన్సు, ఆహారపదార్థాల ధరహెచ్చుదలకు అనుగుణ్యంగాలేదని ఉపన్యాసాలు ఇచ్చారు. రైల్వే అధికారులు తెరచిన డిపోలలో అమ్మేసరుకు సరియైనదికాదనియూ, కొన్ని చోట్ల బజారు ధరలకన్న హెచ్చుగా వున్నందున, వాటివల్ల ప్రయోజనం కలుగటంలేదనియు, ప్రతిరైల్వే ప్రతినిధి తెలియచేశాడు. ఇట్టి విషమ పరిస్థితులలో రైల్వే కార్మికులకర్తవ్యాన్ని తెలియచేస్తూ జి ఐ. పి. రైల్వేపనివారల సంఘ ప్రధానకార్యదర్శి ఒక తీర్మానం ప్రతిపాదించాడు. ఆ తీర్మానంలో ముఖ్య అంశాలు: (1) రైల్వే అధికారులు, రైల్వే కార్మికులకు అవసరమైన యుద్ధ అలవెన్సు ఇచ్చుటలేమ-బోనుస పద్ధతి రద్దు కావాలంటే, హెచ్చు జీతాలు చేస్తూ వున్నారు-మిలటరీ యూనిట్సులో చేరినవారికి యుద్ధ అలవెన్సు హెచ్చుచేయనవసరం లేదనటం సమంజసం కాదు-రైల్వే అధికార్లు ప్రతి స్టేషన్‌వద్ద చౌకడిపోలు పెట్టి, జీవితానికి కావలసినఅన్నివస్తువులు ఇవ్వాలి ఆడిపోలు రైల్వే అధికారులు, పనివారల ప్రతినిధులు, కూడుకున్న కమిటీల ఆజమాయిషీలో వుండాలి (2) ఇట్టి కోర్కెలను సాధించుటకు రైల్వే కార్మికులు సమ్మె చేయవలసిన పరిస్థితులకు లాక్కురాబడ్డారు. కాని. మాతృభూమిమీదికి, జపాను హంతకులు దాడిరామన్న సమయంలో రైల్వే పరిశ్రమలో ఎట్టి అశాంతి ప్రబలకూడదు. రైల్వేలు అపుదల కాకూడదు. రైల్వేకార్మికుల దేశభక్తిపూరితమైన పనిని గుర్తిస్తూ, ఇంతకాలం వేచియున్నాం. కాని రైల్వేబోర్డు పంథాలో మార్పు రాలేదు (3) కాబట్టి ప్రతి రైల్వే యూనియన్-వేలకొద్ది సభ్యులను చేర్పించాలి, ప్రతి స్టేషన్‌కు యూనియన్ కమిటీలు ఏర్పాటు జేయాలి ఆకస్మిక సమ్మెలు జరక్కుండా చూడాలి. అఖిలభారత రైల్వే పనివారల సమ్మేళనం, 81 A దేశరక్షణ నిబంధనలక్రింద, ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరాలి. ప్రభుత్వం జోక్యం చేసుకొనకపోతే అనుబంధ యూనియన్లు తమ రూల్సు అనుసరించి, సమ్మె నోటీసు ఇచ్చు అవసరాన్ని గురించి యూనియన్ సభ్యుల వోట్లు తీసుకోవాలి. (4) రైల్వేపనివారల సమ్మేళనం సంప్రతింపులు సాగిస్తుంది. (5) ఈతీర్మానాన్ని ఆచరణలో పెట్టుటకు ఒక కమిటీని నియమించాలి.

ఇదే మాదిరి తీర్మానం ఇంకొక యూనియన్ ఇచ్చింది. ఈ తీర్మానాలపైన వచ్చిన చర్చలలో యం యస్. యం; యస్. ఐ. ఆర్.; యన్. యస్. ఆర్. ప్రతినిధులు జి. ఐ. పి తీర్మానాన్ని బలపరచారు. కాని, మితవాద నాయకత్వానికి తీర్మానం రావటం ఇష్టంలేదు. అందువల్ల వారు రైల్వేబోర్డు పంథా విపులంగా తెలుసుకొనేదే తీర్మానం చేయకూడదన్నారు. చౌక డిపోలవల్ల ఎంతలాభం వుంటుందో తెలుసుకోవాలంటూ, రైల్వేబోర్డును కలుసుకొనుటకు ఒక సబ్‌కమిటీ నియమించారు

రైల్వే అధికారుల ధోరణి

మార్చి 26 తేదీన రైల్వే అధికారులను సబ్‌కమిటీ కలుసుకొంది. రైల్వే అధికారులు తమ డిపోలలో అన్ని సరుకులు అమ్ముతామనియూ, ధరలు పెంచరనియూ, పనివారలకు ఆహారపదార్థాలు అందజేయటమే వీరి ఉద్దేశమనియూ, తెలియజేశారు. వారు ఇచ్చిన జవాబులతో ప్రతినిధులు సంతృప్తిచెందలేదు

27 తేదీన మరల సమావేశం జరిగింది సభముందు రెండు తీర్మానాలు వచ్చినవి. రెండూ ఒకే మాదిరిగా వున్నవి. అందువల్ల జి ఐ. పి. తీర్మానాన్ని కామ్రేడ్ యస్. ఎ. జోషి వుపసంహరించుకున్నాడు. కాని, జమ్నాదాసు మెహతా, తీర్మానం వ్రాయడం ఒక కమిటీకి వదలాలన్నాడు. సభలో చేసిన ఉపన్యాసాలు ఆధారం జేసుకొని తీర్మానం వ్రాయుటకు, మొదటిరోజున నియమించిన కమిటీకి అధికారం ఇచ్చారు.

తీర్మానం

ఈ తీర్మానంలో, రైల్వేఅధికారులు ఇచ్చిన యుద్ధ అలవెన్సు, ఆహారపదార్థాలధరల హెచ్చుదలకు అనుగుణ్యంగా లేదని తెలియజేస్తూ, కలకత్తా సమావేశంలో చేసిన తీర్మానాన్ని ఆధారంచేసుకొని సంప్రదింపులు సాగించాలన్నారు. సంప్రదింపులకు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీలోకి ప్రతి యూనియన్ నుంచి ఒక ప్రతినిధిని తీసుకున్నారు. ఒక నెలరోజులలోపుల సంప్రదింపులవల్ల సరియైన ప్రయోజనం కలుగకపోతే, ప్రభుత్వంజోక్యం కలుగజేసుకోవాలని తీర్మానించారు.

మనకర్తవ్యం

సంప్రదింపులు సాగుచున్నవికదా అనిమనంచూస్తూ కూర్చో కూడదు. క్రిందనుంచి వత్తిడివుంటేగాని నాయకత్వం కదలదు, యూనియన్‌లో వేలకువేలు సభ్యులను చేర్పండి - ప్రతిస్టేషన్‌కు కమిటీలు, ఏర్పాటుజేయండి-వూరేగింపులు, మీటింగులు, మహజర్లుద్వారా ఆందోళన సాగించండి.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada

END OF ISSUE